నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
గురువారం
12-9-2024
పేజీలు 4
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడికి కీలక పదవి

విశాఖపట్నం, సెప్టెంబరు 10, మేజర్‌న్యూస్

ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్ ఛైర్మన్‌గా టీడీపీ నేత, కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ఎన్నికయ్యారు. ఢిల్లీలో జరుగుతున్న 2వ ఆసియా-పసిఫిక్ మినిస్టీరియల్ కాన్ఫరెన్స్‌లో 40 దేశాల సభ్యులు ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ దేశం తరపున దక్కిన ఈ గౌరవాన్ని బాధ్యతగా స్వీకరిస్తానని తెలిపారు. విమానయాన మిగతా 2లో

ఎస్.కోట పోలీసుస్టేషన్‌ను సందర్శించిన ఎస్పీ

స్థానిక సమస్యలపై ఆరా

విజయనగరం, సెప్టెంబరు 10, మేజర్‌న్యూస్

శృంగవరపుకోట పోలీస్ స్టేషన్‌ను బుధవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సందర్శించారు. శృంగవరపుకోట పోలీస్ స్టేషన్ సందర్శించిన ఆయన స్థానిక పోలీస్ అధికారులను స్థానిక సమస్యలుపై ఆరా తీశారు, అనంతరం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ, శృంగవరపుకోట స్టేషన్ పరిధిలో ప్రధాన సమస్య అయినటువంటి గంజాయి అక్రమ రవాణా, పట్టణంలో ట్రాఫిక్ సమస్య, అలాగే ప్రధాన రహదారులు ఆక్రమించి వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు పాలవుతుండటంతో ఈ సమస్యలన్ని అరికట్టేందుకు స్టేషన్‌లో చాలీ చాలని సిబ్బంది అవటం వలన తక్షణమే తగినంత సిబ్బందిని సమకూర్చి సమస్యలన్నీ పరిష్కరిస్తామని అన్నారు. వీరితో పాటు స్టేషన్ సర్కిల్ ఇనస్పెక్టర్ నారాయణ మూర్తి, రూరల్ సీఐ రవికుమార్, ఎస్ఐ గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలి

జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్

పార్వతీపురం, సెప్టెంబరు 10, మేజర్‌న్యూస్

జిల్లాలో ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టరు ఎ.శ్యామ్ ప్రసాద్ ఇంజనీరింగు అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టరు కార్యాలయ సమావేశం మందిరంలో పంచాయతీరాజ్, గ్రామీణ నీటిసరఫరా, రోడ్లు భవనాలు, గిరిజన ఇంజనీరింగు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు సౌకర్యం లేని ప్రతి గ్రామాన్ని గుర్తించి, రోడ్డు కొరకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గిరిజన, మారుమూల గ్రామాల నుండి డోలీ మోతలు లేకుండా వారికి రహదారి సౌకర్యం కల్పించుటకు ఇంజనీరింగు పనులలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. అవసరం లేని పనులను రద్దు చేసి, అవసరమైన చోట్ల కొత్తగా ప్రతిపాదనలు పంపించాలని తెలిపారు. రోడ్డు కనెక్టివిటీ లేని గ్రామాలు, రహదారి అనుసంధానం, అసలు సిసిరోడ్డు లేని గ్రామాలు ప్రాధాన్యతా క్రమంగా పనులను చేపట్టాలని జిల్లా కలెక్టరు తెలిపారు. వర్షాలు పడే సమయం కావున మంచినీరు కలుషితంగా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నీటి సరఫరాలో అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామీణ నీటి సరఫరా అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.రామచంద్రరావు, జిల్లా ఆర్.డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకరరావు, ఇంచార్జి జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారి రవి, పంచాయతీ రాజ్, గ్రామీణనీటి సరఫరా, ఐటిడిఎ ఇంజనీరింగు అధికారులు పాల్గొన్నారు.

విజయసాయి రెడ్డి కుమార్తె నిర్మించిన

గోడ కూల్చివేత ఖర్చు ఎవరు భరించారు

హైకోర్టు ఆరా తీయడంతో జీవీఎంసీ ఖర్చులేనని న్యాయవాది వెల్లడి
ఆ ఖర్చుల బిల్లులు సమర్పించాలని హై కోర్టు ఆదేశం

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్

విశాఖ జిల్లా భీమిలి బీచ్ సమీపంలో సీఆర్‌జడ్ నిబంధనలు ఉల్లంఘించి వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కుమార్తె పెనక నేహారెడ్డి నిర్మించిన ప్రహరీ గోడ కూల్చివేతపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇరువర్గాలు తమ వాదనలను కోర్టుకు వివరించాయి. పెనక నేహారెడ్డి భీమిలి బీచ్‌లో నిర్మించిన కొంత గోడను అధికారులు కూల్చినట్లు జీవీఎంసీ తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. అయితే అందుకైన ఖర్చులు ఎవరు భరించారని న్యాయమూర్తి ప్రశ్నించగా.. జీవీఎంసీ ఖర్చులతోనే కూల్చినట్లు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. అయితే కూల్చివేతలకు అయిన ఖర్చులకు సంబంధించిన బిల్లులను సమర్పించాలని జీవీఎంపీ తరపు న్యాయవాదిని హైకోర్టు ఆదేశించింది. మిగిలిన నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకున్నారని మిగతా 2లో

రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు చేపడతాం

పెద్ద గనగళ్ల వాని పేట వద్ద కోతకు గురైన ప్రాంతాన్ని పరిశీలించిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్, ఎమ్మెల్యే గొండు శంకర్ -బోట్లపై వెళ్లి నదీ పరివాహక ప్రాంతంలో కోత ప్రాంతాలు పరిశీలన

శ్రీకాకుళం, సెప్టెంబరు 11, మేజర్ న్యూస్:

నాగావళి నదిలో వరద వరద ఉధృతికి కోతకు గురవుతున్న పెద్ద గనగళ్ళవానిపేట వద్ద సముద్ర తీర ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ గురువారం పరిశీలించారు. గ్రామస్తుల సమాచారం మేరకు కోతకు గురవుతున్న ప్రాంతాన్ని బోట్లపై వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నదీ ప్రవాహం తన దిశను మార్చుకోవడం వలన సముద్ర ప్రాంతం కోతకు గురవుతుందని చెప్పారు. దీనివలన గ్రామానికి కూడా వరద ఉప్పు పొంచి ఉందని పేర్కొన్నారు. చాలావరకు సముద్రతీరం కోతకు గురైనట్టు గుర్తించారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే ఈ ప్రాంతంలో రక్షణ కూడా నిర్మాణం చేపట్టి ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపుతామని కలెక్టర్, ఎమ్మెల్యే ప్రజలకు తెలిపారు. గత కొన్ని నీళ్లుగా ఈ సమస్య ఉందని, ప్రజలు ఆందోళన చెందవద్దని అన్ని విధాలుగా అండగా ఉంటామని కలెక్టర్, ఎమ్మెల్యే గ్రామస్తులకు చెప్పారు. అలాగే ఈ ప్రాంతంలో పార్కులను నిర్మించి ప్రజలకు అందుబాటులోకి తెస్తామని చెప్పారు. ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే బీచ్‌ను సుందరంగా తీర్చిదిద్ది పర్యటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని హామీలు ఇచ్చారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ గ్రామస్తులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని చెప్పారు మత్స్యకారు గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు మత్స్యకారులకు లాభం చేకూర్చే విధంగా అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్టు వివరించారు. వీరితోపాటు టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, సంబంధిత శాఖల అధికారులు, మత్స్యకారులు, గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు

అభివృద్ధి కుంటుపడితే కఠిన చర్యలు

ఎంపిడిఓలపై జిల్లా కలెక్టర్ ఆగ్రహం -లక్ష్యాలను సాధించని హౌసింగ్ సిబ్బంది జీతాలు నిలిపేయాలి
-వర్షాలవల్ల నష్టపోయిన ప్రతీఒక్కరికీ న్యాయం జరగాలి -స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్

విజయనగరం, సెప్టెంబరు 11,మేజర్ న్యూస్

మండలాల్లో అభివృద్ధి కుంటుపడితే, సంబంధిత ఎంపిడిఓపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హెచ్చరించారు. అభివృద్ధి కార్యక్రమాల్లో వెనుకబడిన ఎంపిడిఓలను, ఇతర అధికారులను సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ నెలలో లక్ష్యాలను సాధించని హౌసింగ్ ఏఈలు, ఇంజనీరింగ్ సహాయకులకు జీతాలను నిలిపివేయాలని ఆదేశించారు. వివిధ శాఖల మండల స్థాయి అధికారులతో బుధవారం సాయంత్రం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో, లక్ష్యాల సాధనలో వెనుకబడ్డ అధికారులపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహాన్ని ప్రదర్శించారు. శానిటేషన్, ఉపాధిహామీ పనులు, హౌసింగ్, వ్యవసాయం, వరద నష్టాలపై ఎంపిడిఓలు, తాశిల్దార్లు, ఈఓపిఆర్‌డిలు, హౌసింగ్ ఏఈలు, ఏఓలు, మండల వ్యవసాయ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. గ్రామాల్లో పరిస్థితి పూర్తిగా మెరుగుపడే వరకూ సూపర్ శానిటేషన్ పనులను కొనసాగించాలని కలెక్టర్ ఆదేశించారు. త్రాగునీటిని నిత్యం క్లోరినేషన్ చేసి సురక్షిత జలాన్ని అందించాలన్నారు. కలుషితమైన నీరు సరఫరా కాకుండా, నీటి సంబంధిత వ్యాధులు ప్రభలకుండా తగిన జాగ్రత్తలను తీసుకోవాలని సూచించారు. అలాగే అవసరమైన చోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, ఎప్పటికప్పుడు ప్రజలకు వైద్య సేవలను అందించాలని సూచించారు. సెప్టెంబరు 20 నాటికి జిల్లాలోని 620 ఎన్‌డబ్ల్యూపిసి సెంటర్లను వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఉపాధి పనుల కల్పన, ఉద్యాన పంటలు, అవెన్యూ ప్లాంటేషన్, ఇన్‌స్టిట్యూ షనల్ ప్లాంటేషన్, కమ్యూనిటీ ల్యాండ్ బ్లాక్స్, ఫారమ్ పాండ్స్, ట్రెంచ్ పనులపై మిగతా 2లో

యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్

పాడేరు, సెప్టెంబరు 10, మేజర్‌న్యూస్

రహదారుల పునరుద్ధరణ పనులు శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలక్టరేట్ నుండి రహదారులు భవనాలు, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా విభాగం, ఎపిఇపిడిసియల్ అధికారులు ఎం.పి.డి.ఓలు, తాహశీల్దారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బ తిన్న రహ దారులు, తాగునీటి వనరులు, విద్యుత్తు సదుపాయాలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ సర్పంచులు, సచివాలయం సిబ్బందితో సమన్వయం చేసుకుని క్షేత్ర స్థాయిలో జరిగిన నష్టాలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అందుబాటులో ఉన్న నిధులను విడుదల చేస్తామని, నిధుల గురించి ఆలోచించకుండా పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. ప్రజల నుండి సేవలపై ఎటువంటి ఫిర్యాదులు మిగతా 2లో

స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అంశంపై కేంద్రం మరింత దూకుడు!

విశాఖపట్నం, సెప్టెంబరు 10, మేజర్‌న్యూస్

రాష్ట్రానికి తలమానికంలా ఉంటూ వస్తోన్న విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని తీసుకుంది.ఇప్పటికే ఈ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ వ్యవహారం రెండు తెలుగు రాష్ట్రాల్లో రాజకీయంగా కూడా చర్చనీయాంశమైన ప్రస్తుత పరిస్థితుల్లో- కేంద్రం మరో అడుగు ముందుకు వేసింది. ప్రైవేటీకరణకు రంగం సిద్ధం చేసింది. విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని వందశాతం మేర ప్రైవేటీకరించి తీరుతామంటూ గతంలో కేంద్ర ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది. దాన్ని విక్రయించే దిశగా అడుగులు వేసింది. ఈ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణను అడ్డుకోవడానికి విశాఖపట్నం సహా రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల ఇదివరకు రాజకీయ పార్టీలు నిర్వహించిన ప్రదర్శనలను గానీ, ఆందోళనలను గానీ కేంద్ర ప్రభుత్వం బేఖాతర్ చేసింది. కేబినెట్ కమిటీ నివేదిక ఇచ్చిన అనంతరం- మరిన్ని కీలక నిర్ణయాలను తీసుకుంది కేంద్ర ప్రభుత్వం. విశాఖపట్నం స్టీల్ ఫ్యాక్టరీలో సబ్సిడయిరీస్ లేదా జాయింట్ వెంచర్స్ ఉంటే వాటిని కూడా వెనక్కి తీసుకుంటామని స్పష్టం చేసింది. 2003లో ఎక్స్‌ప్రెషన్ ఆఫ్ ఇంటరెస్ట్ బిడ్స్‌ను సైతం ఆహ్వానించింది కేంద్ర ప్రభుత్వం. ప్రైవేటీకరణ చర్యలను అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విజయవంతంగా అడ్డుకుంది. ఫలితంగా ప్రైవేటీకరణ ముందుకు సాగలేదు. ఇప్పుడు ఏపీలో ప్రభుత్వం మారింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి సారథ్యంలో రాష్ట్రంలో తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈ నేపథ్యంలోఇక ప్రైవేటీకరణ చర్యలను కేంద్ర ప్రభుత్వం మరింత ముమ్మరం చేసింది. దూకుడు పెంచింది. ఎట్టి పరిస్థితుల్లోనూ తాము విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు చేతుల్లోకి వెళ్లనివ్వబోమంటూ గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇచ్చిన హామీలను ఆందోళనకారులు గుర్తు చేశారు. ఇప్పుడు తాజాగా జరుగుతున్న ప్రైవేటీకరణ చర్యలపై సమాధానం చెప్పాలంటూ పట్టుబట్టారు. మోదీ ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. వారి ఆందోళన నేపథ్యంలో విశాఖపట్నంలో వాహనాల రాకపోకలు స్తంభించాయి. సీఐటీయు, ఇతర కార్మిక సంఘాల నాయకులు, ప్రతినిధులు భారీ సంఖ్యలో రోడ్లపై బైఠాయించడం వల్ల ట్రాఫిక్ జామ్ అయింది. పోలీసులు వారిని నచ్చజెప్పడానికి ప్రయత్నించినా ఫలితం దక్కలేదు. కొన్ని గంటల పాటు రాస్తారోకో కొనసాగింది.

ఇస్కాన్‌లో ఘనంగా జరిగిన రాధాష్టమి వేడుకలు

2 లో

14న జాతీయ లోక్ అదాలత్

జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్

విశాఖపట్నం, సెప్టెంబరు 10, మేజర్‌న్యూస్

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉమ్మడి విశాఖపట్నం జిల్లా పరిధిలోని అన్ని న్యాయ స్థానాల్లో సెప్టెంబర్ 14వ తేదీన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఆలపాటి గిరిధర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. న్యాయ స్థానాల్లో మిగతా 2లో

అనకాపల్లి శంకరంలలో

నీట మునిగిన పంటను పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల

అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్

భారీ వర్షాల నేపథ్యంలో అనకాపల్లి, శంకరం తదితర పరిసర ప్రాంతాలలో నీట మునిగిన పొలాలను మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ రైతులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గంలో భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంట నష్టాలపై నివేదిక తయారు చేయాలని ఏ రైతు వర్షాల కారణంగా నష్టపోకుండా చూడాలని మిగతా 2లో

జీవీఎంసీలో 13న స్థాయి సంఘ సమావేశం నిర్వహణ

విశాఖపట్నం,సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్

మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ స్థాయి సంఘం సమావేశం సెప్టెంబర్ 13వ తేదీ ఉదయం 10 గంటలకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని స్థాయి సంఘం సమావేశ మందిరంలో నిర్వహించబడునని జీవీఎంసీ కార్యదర్శి ఎం.వి.డి.ఫణిరామ్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. సెప్టెంబర్ 4వ తేదీన జరుగవలసిన స్థాయి సంఘ సమావేశం అనివార్య కారణాల వలన వాయిదా పడినందున ఈ సమావేశం మరలా తిరిగి సెప్టెంబర్ 13వ తేదీ అనగా శుక్రవారం ఉదయం 10 గంటలకు నిర్వహించడం జరుగునని కార్యదర్శి తెలియజేశారు.

రెండు గ్రావెల్ వాహనాలు సీజ్

అనకాపల్లి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్

ఎటువంటి అనుమతులు లేకుండా గంగవరం గ్రామం నుంచి గ్రావెల్ తరలిస్తున్న రెండు వాహనాలను బుధవారం పట్టుకుని సీజ్ చేసామని అనకాపల్లి మైన్స్ ఆర్ఐ స్వాతి తెలిపారు. అనకాపల్లి మైన్స్ ఏడీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని, భద్రత దృష్ట్యా కూర్మన్నపాలెం బస్ డిపోలో ఉంచడం జరిగిందని ఆమె అన్నారు. రోడ్డు. మెటల్, గ్రావెల్, మట్టి తరలింపునకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని లేనియడల చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆమె వివరించారు.

వరదలపై రాజకీయాలు మాట్లాడడం

బొత్స అప్పల నరసయ్యకు తగదు

రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్

గత ఐదు ఏళ్లుగా రాష్ట్రంలో ప్రకృతి సహజ వనరులని దోచేసి, రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలకు కారకులైన వారు, విజయవాడలో వరదల సందర్భంగా ప్రజల కోసం అహర్నిశలు శ్రమించి ప్రజల బాగోగులను తీర్చడం ద్వారా సమర్థవంతమైన ప్రభుత్వంగా కీర్తించబడుతున్న చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని విమర్శించడాన్ని చూస్తుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని రాష్ట్ర సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత, సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. నిన్న విజయనగరంలో మాజీ ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం పట్ల మంత్రి ఘాటుగా స్పందించారు. గత ఐదు ఏళ్లలో రాష్ట్రంలో ఏ వైపరీత్యం వచ్చినా ప్రభుత్వం స్పందించిన దాఖలాలు ఏమైనా ఉన్నాయా? చెప్పాలని కొండపల్లి శ్రీనివాస్ నిలదీశారు. దాదాపు మూడేళ్ల క్రితం అన్నమయ్య డ్యాం తెగిపోతే నేటి వరకు వారిని పరామర్శించిన లేదా వారిని ఆదుకున్న దాఖలాలు లేవని, ప్రజల క్షేమాన్ని, బాగోగులను గాలికి వదిలేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో భాగస్వాములైన వ్యక్తులు ప్రస్తుతం సమర్థవంతంగా పనిచేస్తూ ప్రజలను మన్ననలు పొందుతున్న ప్రభుత్వాన్ని విమర్శించడం, ప్రజల పట్ల బాధ్యత లేనితనాన్ని గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. విజయవాడ పరిసరాల్లో బుడమేరు కాలువ గట్లను మట్టి కోసం దోచేసిన వైకాపా నాయకులు మిగతా 2లో

కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడికి కీలక పదవి

(మొదటి పేజీ తరువాయి)

రంగాన్ని ప్రజలకు మరింతగా అందుబాటులోకి తెచ్చేందుకు, సభ్యదేశాల మధ్య రవాణాను సులభతరం చేసేందుకు కృషిచేస్తానని వెల్లడించారు.

విజయసాయి రెడ్డి కుమార్తె నిర్మించిన ..

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ ప్రశ్నించగా.. మూడ్రోజుల్లో సమాధానం ఇవ్వాలంటూ నేహారెడ్డికి నోటీసులిచ్చినట్లు జీవీఎంసీ న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. అనంతరం విచారణను వచ్చే బుధవారానికి హైకోర్టు వాయిదా వేసింది. అయితే నిబంధనలకు విరుద్ధంగా భీమిలి బీచ్‌లో నేహారెడ్డి నిర్మాణాలు చేపడుతున్నారంటూ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ హైకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే.

అభివృద్ధి కుంటుపడితే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

సమీక్షించారు. రెండు వారాల్లో పనులు పూర్తి కావాలని, రూఫ్ వాటర్ హార్వెస్టింగ్ సిస్టమ్స్ ఏర్పాటును రెండు రోజుల్లో పూర్తి చేయాలని, ఉపాధి పనులకు సంబంధించి ఈ నెల 14 లోగా అన్ని మండలాల నుంచి తీర్మాణాలను తీసుకోవాలని ఆదేశించారు. ఉపాధి పనులను ముందుకు తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఎంపిడిఓలపైనే ఉందని స్పష్టం చేశారు. వెనుకబడ్డ ఎంపిడిఓలపై చర్యలు తీసుకుంటామని అన్నారు. గృహనిర్మాణ ప్రగతిలో వెనుకబడ్డ హౌసింగ్ ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లపై కలెక్టర్ మండిపడ్డారు. లక్ష్యాలను ఎందుకు సాధించలేకపోతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికే మూడుసార్లు హౌసింగ్ ప్రోగ్రెస్‌పై సమీక్ష నిర్వహించినప్పటికీ, పనితీరులో మార్పు రాలేదని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఈ నెలలో లక్ష్యాలను సాధించని ఏఈలు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ల జీతాలను నిలిపివేస్తామని ప్రకటించారు. ఎక్కడ అభివృద్ధి ఆగినా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. వ్యవసాయం, వర్షాల ప్రభావంపై సమీక్షించారు. వర్షాలవల్ల నష్టపోయిన ప్రతీఒక్కరినీ న్యాయం జరిగే విధంగా, సర్వేచేసి నివేదికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. సుమారు 14 ఇళ్లు పూర్తిగా, పాక్షికంగా దెబ్బతిన్నట్లు తేలిందని, వాటిని సంబంధిత యాప్‌లో నమోదు చేయాలన్నారు. వాస్తవంగా నీట మునిగి నష్టపోయిన పంటను గుర్తించి, రైతుల పేర్లను నమోదు చేసి, వారందరికీ న్యాయం చేయాలన్నారు. అలాగే నష్టపోయిన పశు సంపదకు కూడా పరిహారాన్ని మంజూరు చేయాలన్నారు. ఈ-పంట నమోదును కూడా త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. రహదారులను తాత్కాలికంగా మరమ్మతు చేసేందుకు నిధులు సిద్ధంగా ఉన్నాయని, ఆ పనులను వెంటనే నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.

ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలి : జెసి సేతుమాధవన్

ఓటర్ల నమోదుకు సంబంధించి ఇంటింటి సర్వే త్వరగా పూర్తి చేయాలని నియోజకవర్గ ఆర్ఓలను, ఏఈఆర్ఓలను జాయింట్ కలెక్టర్ ఎస్.సేతు మాధవన్ ఆదేశించారు. జిల్లాలో సుమారు 88 శాతం సర్వే పూర్తి అయ్యిందని, మిగిలిన దానిని మూడు నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని చెప్పారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 15,63,000 ఇళ్లను సర్వే చేయాల్సి ఉండగా, ఇంకో 1,75,000 ఇళ్లను సర్వే చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ఇఆర్ఓలు, ఏఈఆర్ఓల లాగిన్‌లో పెండింగ్ ఉన్న ఫారమ్-6, ఫారమ్-8 ధరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జెసి సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కేంద్రం నుంచి సిపిఓ పి.బాలాజీ, జెడ్‌పి సిఇఓ శ్రీధర్ రాజా, జిల్లా వ్యవసాయాధికారి తారకరామారావు, డ్వామా పిడి ఉమా పరమేశ్వరి, అదనపు పిడి అరుణశ్రీ, హౌసింగ్ పిడి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అనకాపల్లి శంకరంలలో ..

(మొదటి పేజీ తరువాయి)

వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనకాపల్లి నియోజకవర్గ పరిధిలో ఉన్న తోటాడ, మూలపేట గ్రామాలలో ఆవఖదం పరిది కాలువలను పరిశీలించి ఆదికారులతో చర్చలు జరిపారు. నియోజకవర్గంలో భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తానని రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తానని అన్నారు.

వరదలపై రాజకీయాలు మాట్లాడడం ..

(మొదటి పేజీ తరువాయి)

వాటిని అమ్మి సొమ్ము చేసుకున్నారని, ఫలితంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురించి కావాల్సిన పరిస్థితి ఏర్పడ్డాయని మంత్రి వివరించారు. గతంలో బుడమేరు ప్రక్షాళన కోసం అప్పటి చంద్రబాబు ప్రభుత్వం నిధులు ఇస్తే, ఆ పనులను పూర్తి చేయకుండా వైకాపా నాయకులు ఆయా పనులను అర్థంతరంగా ఆపేసి, బుడమేరు కాలువ గట్లపై ఉన్న మట్టిని అమ్మి సొమ్ము చేసుకున్నారని, ఫలితంగా నేడు విజయవాడ ప్రజానీకం తీవ్రమైన ఇబ్బందులు గురికావాల్సి వచ్చిందని మంత్రి చెప్పారు. ప్రధానంగా విజయవాడలోని సింగినగర్ ప్రాంతం తీవ్రమైన ముంపు గురైనా రాష్ట్ర ప్రభుత్వం తమ శక్తి వంచన లేకుండా ఎప్పటికప్పుడు ప్రజల బాగోగులను చూస్తూ, వారికి అవసరమైన ఆహార పానీయాలను అందించి, సహాయపున రావాస కార్యక్రమాల ద్వారా ఆదుకుందని, ఫలితంగా ప్రజలు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ముందు చూపును, సమర్థతను ప్రజలు వేయినోళ్లతో కీర్తిస్తుంటే చూసి ఓర్చుకోలేని వైకాపా నాయకులు చౌకబారు విమర్శలు చేస్తున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా వైకాపా నాయకులు వారి విమర్శలను కట్టిపెట్టి ప్రభుత్వానికి సరైన సూచనలు సలహాలు ఇవ్వడం ద్వారా ప్రజాభిమానాన్ని చూరగొనవచ్చిన, వైకాపా నాయకుల తీరు చూస్తుంటే వారికి ప్రజల కన్నా రాజకీయాలే ప్రాధాన్యతగా కనిపిస్తున్నాయని, రాష్ట్రం లోనే ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతుంటే మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బెంగళూరు ప్యాలెస్‌లో సేదతీరాలని ఆయన విమర్శించారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో ఏమి చేశాము, ప్రస్తుత ప్రభుత్వం ప్రజలకు ఏం చేస్తుంది అన్న విషయాన్ని బేరీజువేసుకొని మాట్లాడితే బాగుంటుందని వైకాపా నాయకులకు ఆయన సూచించారు. ఇకనైనా వైకాపా నాయకులు తమ విమర్శలు మానుకొని ప్రభుత్వానికి సరైన సూచనలు, సలహాలు ఇస్తే బాగుంటుందని ఆయన హితవు పలికారు. ప్రజల బాధలు, కష్టాలు, కడగండ్ల వేదన వారిని ఏవిధంగా ఆదుకోవాలి అన్న విషయంపై అవగాహన లేకుండా విమర్శలు చేయటం బొత్స అప్పల నరసయ్య అవగాహన రాహిత్యానికి నిదర్శనమని మంత్రి పేర్కొన్నారు.

యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

(మొదటి పేజీ తరువాయి)

రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. సీలేరు -జి.కె. వీధి ప్రధాన రహదారి పునరుద్ధరణ పనులు త్వరగా పూర్తి చేయాలని స్పష్టం చేసారు. శానిటేషన్ పనులు, అప్రోచ్ రోడ్డు పనులు, గ్రామాలలో అంతర్గత రహదారుల పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు, చింతూరు, వి.ఆర్.పురం, కూనవరం మండలాల్లో ప్రత్యేక శానిటేషన్ డ్రైవ్ చేపట్టాలన్నారు. ధారకొండ పంచాయతీలో తాగునీటి సమస్యలను పరిష్కరించాలని గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. సర్పంచులతో మాట్లాడి తాగునీటి సమస్యలు, విద్యుత్తు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో రంపచోడవరం ఐటిడిఏ పిఓ కె.సింహాచలం, రహదా రులు భవనాల శాఖ బాల సుందర బాబు, జిల్లా పంచాయితీ అధికారి కొండల రావు, తాహశీల్దారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

14న జాతీయ లోక్ అదాలత్

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న పెండింగ్ కేసులు, సివిల్, చెక్ బౌన్స్, బ్యాంకింగ్, మోటార్ ప్రమాదాల నష్ట పరిహారాల కేసులు, సెక్షన్ 138 నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ చట్టం కేసులు, బ్యాంకు, మనీ రికవరీ కేసులు, ల్యాండ్ అక్విజిషన్ కేసులు, కార్మిక, కుటుంబ తగాదాలు (విడాకులు కేసులు కాకుండా), పారిశ్రామిక వివాదాలు, రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు పరిష్కారానికి వస్తాయని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వివరాలకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, న్యాయ సేవా సదన్, విశాఖపట్నంలో లేదా 0891 - 2560 414, 2575046 ఫోన్ నెంబర్లలో, vskpdlsa@yahoo.com, dlsa.vsp@gmail.com, మండల న్యాయ సేవా సంఘాలు(భీమిలి, గాజువాక, అనకాపల్లి, నర్సీపట్నం, ఎలమంచిలి, చోడవరం, మాడుగుల, అరకు, చింతపల్లి, పాడేరు)లో సంప్రదించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

ఇస్కాన్‌లో ఘనంగా జరిగిన రాధాష్టమి వేడుకలు

విశాఖపట్నం, సెప్టెంబరు 10, మేజర్‌న్యూస్

శ్రీమతి రాధా రాణి ఆవిర్భావ దినోత్సవమైన రాధాష్టమి సందర్భంగా ఇస్కాన్ లో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా తెల్లవారుజామున 4:30 కు మంగళహారతి 8 గంటలకు దర్శన హారతి, 9 గంటల నుంచి హరినామ సంకీర్తన, 11గంటలకు పంచామృత అభిషేకం నిర్వహించారు. శ్రీమతి రాధారాణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మందిర అధ్యక్షులు శ్రీమాన్ సాంబ ప్రభుజీ, పూజ్య నితాయిసేవని మాతాజీల వారిచే ఉదయం 11.30 గంటలకు రాధాకృష్ణ లీలలపై ప్రత్యేక ప్రవచనము విని భక్తులందరూ ఎంతో ఆనందించారు. మధ్యాహ్నం 12:30 గం.లకు భక్తులందరికీ విందు ప్రసాద వితరణ జరిగింది. అలాగే మహిళా భక్తులకోసం ప్రత్యేక కుంకుమార్చన కార్యక్రమం కూడా నిర్వహించారు. మరిన్ని వివరాల కొరకు మా ప్రతినిధి వంశీకృష్ణను ఏ సంప్రదించాలని కోరుచున్నాము.

74వ వార్డు లో అన్న సమారాధన

గాజువాక, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

జీవీఎంసీ 74వ వార్డు పెద్ద కోరాడ గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్న సంతర్పణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ తిప్పల వంశి రెడ్డి పాల్గొన్నారు. ముందుగా గణేష్ విగ్రహానికి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్న సమారాధన ప్రారంభించారు. ఈ సందర్భంగా వంశి రెడ్డి మాట్లాడుతూ ఈ గణపతి దేవుడు ఆశీస్సులు ప్రజలందరి పైన ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ గణేష్ దేవుడు దీవెనలు ప్రజలందరి పైన కూడా ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో పులి అప్పల రెడ్డి,వెంపాడ ప్రసాద్ రెడ్డి, అప్పలరాజు, ప్రభాకర్ రెడ్డి, కన్నారావు,సంతోష్ రెడ్డి,మహిళలు, యువకులు గ్రామ పెద్దలు గణేష్ యూత్ కమిటీ పాల్గొన్నారు.

అమరవీరులకు నివాళులర్పించిన

అటవీశాఖ అధికారులు

రేంజ్ అధికారి సుంకర వెంకటరావు

గొలుగొండ, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

అనకాపల్లి జిల్లా కృష్ణదేవపేట ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో జాతీయ అటవీ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరులకు కృష్ణదేవి పేట రేంజ్ అధికారి సుంకర వెంకటరావు డిప్యూటీ రేంజ్ అధికారి సత్యనారాయణ గొలుగొండ సెక్షన్ ఆఫీసర్ లక్ష్మణరావు అమరవీరుల చిత్రపటాలకు పూలమాలను నివాళులు అర్పించారు ఈ సందర్భంగా రేంజ్ అధికారి సుంకర వెంకటరావు ఎందరో అటవీ అధికారులు సిబ్బంది విధి నిర్వణలో ప్రాణ త్యాగాలు చేశారని వారందరిని ఎప్పటికీ మరవకూడదనిఈ సందర్భంగా వారు గుర్తు చేశారు అమరవీరులను స్మరించుకోవాలనే ఈ కార్యక్రమంలో నిర్వహించడం జరిగిందని ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో గొలుగొండ గార్డ్ సత్యనారాయణ, కృష్ణ దేవి పేట గార్డ్ ఎరుకులమ్మ అటవీశాఖ అధికారులు గౌరేషు, గణపతి బేస్ క్యాంపుసిబ్బంది పాల్గొన్నారు.

బాల వరసిద్ధి వినాయక ఆలయంవద్ద

భారీ అన్న సమారాధన

రావికమతం, సెప్టెంబర్ 11. మేజర్‌న్యూస్:

టి. అర్జాపురం బాల వరసిద్ధి వినాయక ఆలయంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహా నిమజ్జన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు గుంటూరు లక్ష్మణరావు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చతుర్థి నాడు ఏర్పాటుచేసిన వారి విగ్రహానికి ఐదు రోజులు అత్యంత వైభవంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. దీనిలో గ్రామానికి చెందిన అన్ని వర్గాలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఉప్పరిపేటలో ఇసుకరీచ్

- ఆర్డీవో ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

- నియోజకవర్గ నిర్మాణదారులకు ఇసుక అందుబాటు

నరసన్నపేట, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

నరసన్నపేట మండలంలో ముసిడిగట్టు పంచాయతీ ఉప్పరిపేట గ్రామం వంశధార నది పరవాక ప్రాంతంలో ఇసుక రీచ్ నిర్వహణకు ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసిన నేపథ్యంలో గ్రామంలో ఆర్డిఓ ఆధ్వర్యంలో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ బుధవారం నిర్వహించారు. ఉప్పరిపేట గ్రామం సర్వేనెంబర్ 1నందు వంశధార నదిలో 2.30 హెక్టార్లలో సంవత్సరానికి 23 వేల క్యూబిక్ మీటర్ల సాధారణ ఇసుక తవ్వకం జరపబడుతుందని దీనికి గ్రామస్తులంతా సహాయ సహకారాలు అందించాలని, నరసన్నపేట పరిసర ప్రాంతాలకు అవసరమైన ఇసుకను ఈ ర్యాంపు ద్వారా వినియోగించుకునేందుకు ఈ ర్యాంపును సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో సిహెచ్ రంగయ్య అన్నారు. సమావేశానికి హాజరైన గ్రామస్తులు రీచ్ నిర్వహణకు తమ తెలియజేశారని రెవెన్యూ మైన్స్ అధికారులు తెలియజేశారు. ఈ సమావేశంలో నరసన్నపేట మండల రెవెన్యూ అధికారులు, మైన్స్ అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రావికమతంలో శుక్రవారం విద్యుత్

సరఫరాకు అంతరాయం

రావికమతం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

రావికమతం, తట్టబంద స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నామని ఏపీ ట్రాన్స్ కో నర్సీపట్నం ఈఈ రామకృష్ణారావు, స్థానిక ఏ ఈ నందన్ తెలిపారు. వార్షిక మరమత్తులు, విద్యుత్ సరఫరా తీగల కు అడ్డుగా ఉన్న చెట్లు కొమ్మలు తొలగింపుకు శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సరఫరా నిలి పివేస్తున్నామని తెలిపారు ఈ కారణంగా మేడివాడ గర్నికం, మరుపాక,గుడివాడ గుడ్డిప తట్టబంద గొంప ఈ అసౌకర్యానికి సహకరించాలని కోరారు.

వరద బాధితులకు ఆర్థిక సహాయం

సంతబొమ్మాలి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

విజయవాడ వరద బాధితులకు నౌపడ సత్య సాయి విద్యానికేతన్ చెందిన విద్యార్థులు ఆర్థిక సహాయం బుధవారం అందజేశారు. విద్యార్థుల నుండి మొత్తం పదివేల రూపాయలు విరాళాలు సేకరించామని ఈ మొత్తం యూనియన్ ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కు అందజేస్తామని కరస్పాండెంట్ ఎం.చంద్రశేఖర్ తెలిపారు.

రావికమతం ఎస్సైగా ముద్దపు రఘువర్మ

రావికమతం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

రావికమతం నూతన ఎస్సైగా ఎం రఘువర్మ ను నియమిస్తూ అనకాపల్లి ఎస్పీ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం అనకాపల్లి ఉమెన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఆయనను రావికమతం బదిలీ చేశారు. ఎస్సై ధనంజయనాడులో అనకాపల్లి వీ ఆర్ కు రిపోర్ట్ చేయాలని ఈ ఉత్తర్వులు పేర్కొన్నారు. అలాగే కొత్తకోట నూతన ఎస్సైగా అనకాపల్లి పోలీస్ కంట్రోల్ రూమ్‌లో పనిచేస్తున్న మండల శ్రీనివాస్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తకోటలో పనిచేస్తున్న ఎస్సై కే లక్ష్మణరావు ను కసింకట పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు.

జాబ్ మేళా పోస్టర్‌ను విడుదల చేసిన ఎం.ఎల్.ఎ

పాలకొండ, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

పాలకొండలో మెగా జాబ్ మేళాను ఈ నెల 17న నిర్వహిస్తున్నట్లు పాలకొండ నియోజకవర్గ శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ తెలిపారు. ఈ మేరకు బుధవారం పాలకొండలో పోస్టర్ ను విడుదల చేసారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధికల్పనలో భాగంగా పది , ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ , ఎంఎస్సీ విద్యార్హతలు కలిగి, 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువతీ, యువకులు అర్హులన్నారు. జాబ్ మేళా 17వ తేదీ ఉదయం 9 గంటల నుండి పాలకొండ శ్రీ సత్య సాయి డిగ్రీ కళాశాలలో జరుగుతుందన్నారు. ఈ మెగా జాబ్ మేళకు 16 కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నారని, 1050 పోస్టులు ఆయా కంపెనీలలో భర్తీ చేస్తున్నారని ఆయన తెలిపారు. మేళాలో పాసిసెట్టర్ బిజినెస్ సొల్యూషన్స్, ఆల్ సెట్ బిజినెస్ సొల్యూషన్స్, ఎంఎన్ సి కంపెనీ, డెక్కన్ ఫైన్ కెమికల్స్, పానసోనిక్ లైఫ్ సొల్యూషన్స్, హెటిరో డ్రగ్స్, వింటా ల్యాబ్స్, వశిష్ఠ లైఫ్ సైన్సెస్, పేటియం, అడికో, ముత్తూట్ ఫైనాన్స్, టీం లీజ్ (ఎస్ బిఐకార్డ్స్), అపోలో ఫార్మసీ, నవత ట్రాన్స్పోర్ట్, ఫ్లిప్ కార్ట్, కె ఎల్ గ్రూప్ - అమెజాన్ కంపెనీ లు పాల్గొంటున్నాయని చెప్పారు. ఈ కంపెనీలు కస్టమర్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్, ప్రొడక్షన్ కెమిస్ట్, ట్రైనీ కెమిస్ట్, ట్రైనీ ఆపరేటర్, ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్, పికింగ్ అండ్ ప్యాకింగ్, ప్రొబేషనరీ ఆఫీసర్, టెలి కాలర్స్ - ఎగ్జిక్యూటివ్, ఫార్మసిస్ట్, రిటైల్ ట్రైనీ అసోసియేట్, ఫార్మసీ అసిస్టెంట్, డ్రైవర్, క్లర్క్, వెహికల్ హెల్పర్ తదితర పోస్టులను భర్తీ చేస్తున్నారని ఆయన వివరించారు. ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ, యువకులు తమ వివరాలను skilluniverse.apssdc.in వెబ్ సైట్ లో విధిగా నమోదు చేసుకోవాలని ఆయన చెప్పారు. రిఫరెన్స్ నెంబర్ తో పాటుగా రెస్యూమే, ఆదార్ కార్డు, విద్యార్హత సర్టిఫికేట్లు ఒరిజినల్ మరియు జెరాక్స్, ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఉదయం 9 గంటలకు జాబ్ మేళా జరుగు ప్రదేశంలో హాజరు కావాలని ఆయన అన్నారు. వివరాలకు 6301275511, 7993795796 ఫోన్ నంబర్లకు సంప్రదించ వచ్చని తెలిపారు.

జిల్లా కలెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే

రణస్థలం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

ఎచ్చెర్ల నియోజకవర్గంలో ఇటీవల కురిసిన వర్షాల వలన దెబ్బతిన్న గ్రామీణ రోడ్లు, చెరువులకు సంబంధించి వినతి పత్రాన్ని అందించి, ఆ అంశాలపై చర్యలకు ఆదేశాలు జారీ చేయవలసిందిగా కోరుతూ బుధవారం శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ ని ఎచ్చెర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు(ఎన్ ఈ ఆర్) కలసి నియోజకవర్గంలో నెలకొని ఉన్న పాలన పరమైన పలు సమస్యలను తీసుకుని వెళ్ళగా సానుకూలంగా జిల్లా కలెక్టర్ స్పందించారు. ఆయన వెంట జిల్లా టిడిపి మాజీ అధ్యక్షులు చౌదరి నారాయణమూర్తి బాబ్జి , ముప్పిడి సురేష్ ,లంక శ్యామల రావు , జీరు రామారావు , పిన్నింటి మధుబాబు , బాడన జనార్ధన్ , గాలి రెడ్డి , నూకరాజు , అబ్బు , అమ్మి నాయుడు, రౌతు శ్రీనివాసరావు , గాడు రామారావు , యర్రయ్య తదితరులు ఉన్నారు.

ఎస్సైను కలిసిన జనసేన నాయకులు

మాడుగుల, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

మాడుగుల ఎస్సైగా ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జీ.నారాయణరావును జనసేన పార్టీ మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త రాయపురెడ్డి కృష్ణ ఆధ్వర్యంలో మాడుగుల మండల జనసేన టీం సభ్యులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సైకు పుష్పగుచ్చం ఇచ్చి సాలువుతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గర్రెడ్డి శివాజీ, దాసరి అచ్యుత రావు, కార్యదర్శి పిల్లా నాయుడు, రెడ్డి సాయి, దామరౌత్ అశోక్, సీనియర్ నాయకులు గట్టా రామారావు, మండల యువజన విభాగం అధ్యక్షులు పడాల చాణిక్య, గూటాల కన్నారావు, తూరుబిల్లి ప్రసాదు, కె.కోటపాడు మండల ప్రధాన కార్యదర్శి కుంచా అంజిబాబు, మాడుగుల టౌన నుండి ఎల్లపు రమేష్, గండం రాంబాబు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

ఆపరేషన్ల నిమిత్తం 52 మందిని తరలింపు

మాడుగుల, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

మండలంలోని విజే.పురం, ఒమ్మలి, గాదిగాయి, ముకుందపురం, వంటర్లపాలెం గ్రామాల నుంచి 52 మంది కళ్ళు, మూలవ్యాధులు, గుండె, స్త్రీల సమస్యలు ఆపరేషన్‌లు నిమిత్తం బానోదయ సంస్థ, శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి దేవాలయం వ్యవస్థాపకులు, చైర్మన్, విశ్వహిందూ పరిషత్ మాడుగుల మండలం అధ్యక్షులు రాపేటి రామకొండా రావు మాస్టర్ ఆధ్వర్యంలో సంగివలస అనిల్ నీరుకొండ ఆసుపత్రికి బస్సులో తీసుకొని వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ మండల ఉపాధ్యక్షులు కరణం దేముళ్ళు, విశ్వ హిందూ పరిషత్ అధ్యక్ష, కార్యదర్శులు, విజే.పురం పడాల శ్రావణి, గాదిరాయి శనివాడ అప్పల నర్సింనాయుడు, సత్యారావు పాల్గన్నారు. ఆపరేషన్ అవసరం అయిన వారిని ఆసుపత్రి లో ఉంచి మూడు పూటలు ఆహారం ఇచ్చి ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా ఆపరేషన్‌లు చేసి పంపించనున్నారు.

శ్రీ గణేష్ యూత్ వినాయకుడిని దర్శించుకున్న ప్రముఖులు

గాజువాక, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

జీవీఎంసీ 72వ వార్డు వినాయక నగర్ లో శ్రీ గణేష్ యూత్ బి. లీలా ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరసిద్ధి వినాయకనీ 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి, న్యూ పోర్ట్ పోలీస్ స్టేషన్ సిఐ దాలి బాబు, గాజువాక ఎస్సై మన్మధరావు దర్శించుకుని వినాయకునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఏకమై వినాయక నవరాత్రులు ఘనంగా నిర్వహించడం ఎంతో ఆనందకరమైన విషయం అని

అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ యూత్ సభ్యులు బి. జయవర్ధన్, ధనుంజయ్, సాయి, శ్రీఖర్, జైఖర్, బి .మహివర్ధన్, ఆయూష్,వెంకటేష్ , రుత్విక్, మనీష్ , మోహన్, రేశ్వంత్, కార్తీక్, ప్రహుత్, నిశాంత్, శివ,కౌశిక్, అనిక్ అధిక సంఖ్యలో మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపుతో

ఏపీ సీఎం సహాయనిధికి చేరుతున్న విరాళాల వెల్లువ

బొబ్బిలి రూరల్, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

విజయవాడలో బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయాలని ఎమ్మెల్యే బేబినాయన ఇచ్చిన పిలుపు మేరకు పలువురు దాతలు ముందుకు రావడం జరిగింది.ఈ మేరకు బుధవారం బొబ్బిలి పట్టణం వెలమవీధికి చెందిన అలజంగి అనంతరావు రూ10,116/- మరియు ఎ. లక్ష్మణ రావు (రిటైర్డ్ టీచర్, బొబ్బిలి) రూ10,000/- ల చెక్కును విజయవాడ వరద బాధితుల సహాయార్థం" తమ వంతుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) కి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో అందజేసారు. అలాగే మల్లంపేట కి చెందిన తెంటు రమేష్ 10 వేలు, ఇందిరమ్మ కాలనీ కి చెందిన టిడిపి దివ్యంగుల కార్యదర్శి చీమల రాంబాబు 5 వేలు, 31 వి వార్డు మాజీ కౌన్సిలర్ యన్నా బాబు 5 వేలు రూపాయి విలువ గల చెక్కులను ఎమ్మెల్యే బేబినాయన కు అందజేశారు.

పంచాయితీలు సంపద కేంద్రాల నుండి

ఆదాయం సమకూర్చుకోవాలి

చెత్త నుంచి సంపద సృష్టించిన గర్నికం పంచాయతీ సిబ్బంది

రావికమతం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

మండలంలో గర్నికం పంచాయితీ ఎట్టకేలకు చెత్త నుంచి సంపదను సృష్టించారు. ఈ పంచాయతీలో తడి పొడి చెత్తలను సేకరించి సంపద తయారీ కేంద్రానికి పారిశుధ్య కార్మికులు తరలిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పంచాయతీ కార్యదర్శి స్వామి వర్మి కంపోస్ట్ తయారీ విధానాన్ని తెలుసుకున్నారు. ఈ మేరకు ఈ తడి పొడి చెత్తలను వేరు చేయించి వీటిలో వానపాములను వదిలారు. కొన్ని రోజులు లోనే ఎరువుగా తయారు అయ్యింది. దీనిని గ్రామస్తులకు ఐదు కిలోలు చొప్పున ప్యాకింగ్ చేసి అతి తక్కువ ధరకే విక్రయిస్తున్నారు. ప్రస్తుతం రైతుల నుంచి అంతంత మాత్రమే ఆదరణ లభిస్తుందని డిమాండ్ పెరిగితే మరింత ఎక్కువ వర్మీ కంపోస్ట్ తయారీకి చర్యలు తీసుకుంటానని పంచాయతీ కార్యదర్శి స్వామి తెలిపారు.

దసరా ఉత్సవ కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా శ్రీనివాస్

పెదబయలు, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

మండల కేంద్రంలో అక్టోబర్ మూడవ తేదీ నుండి జరుగు దేవీ నవరాత్రుల దసరా మహోత్సవాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు పాంగి సింహాచలం కార్యదర్శిగా శ్రీశైలం శ్రీనివాస్ కోశాధికారి మండి కిషోర్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు బుధవారం శ్రీదేవి మోద హరిహరపుత్ర మోటార్ యూనియన్ గౌరవ అధ్యక్షులు చండా చిట్టిబాబు చండా నిలయ్య అధ్వారంలో జరిగినదసరా కమిటీ సమావేశంలో వాహన ఓనర్లు దసరా ఉత్సవ కమిటీ ఏకాకి గ్రీలంగా తీర్మానిస్తూ ఆమోదించ డమైనది ముగ్గురు కమిటీ ప్రతినిధులతో పాటు మరో పదిమంది సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అనంతరం దసరా ఉత్సవా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ దేవీ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా నిర్వహిం చేందుకు తమ వంతు కృషి చేస్తామని వారు అన్నారు అలాగే మోటార్ యూనియ న్ వాహన ఓనర్లతో పాటు వర్తకులు మండల ప్రజలందరూ కూడా సహకరిం చాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో వాహన వనరులు పాల్గొనడం జరిగినది.

జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకు వస్తా

పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను కలిసిన జిల్లా అధ్యక్షులు విద్యాసాగర్

బొబ్బిలి, సెప్టెంబర్11, మేజర్‌న్యూస్:

కాంగ్రెస్ పార్టీ విజయనగరం జిల్లా అధ్యక్షుడిగా ఎం. విద్యాసాగర్(వినయ్) ను నియమిస్తూ ఏఐసీసీ ఉత్త ర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఆంధ్ర ప్రదేశ్ పార్టీ అధ్యక్షులు వైఎస్ షర్మిల ని బుధవారం విజయవాడ పార్టీ కార్యాల యంలో మర్యాదపూర్వకంగా కలి శారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బొబ్బిలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నీ పూర్వవైభవం తీసుకొస్తానని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, ఈ అవకాశం ఇచ్చిన మల్లికార్జున్, రాహుల్ గాంధీ, వైయస్ షర్మిలకు కృతజ్ఞతలు తెలిపారు.

పాత హౌసింగ్ పెండింగ్ బిల్లులు పరిశీలన

మెలియాపుట్టి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

మెలియాపుట్టి మండల కేంద్రంలో బుధవారం హౌసింగ్ అధికారులు పర్యటించారు. ఈ సందర్భముగా ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా 2016బి18వ సంవత్సరములో నిర్మించిన ఇల్లు, పాత హౌసింగ్ పెండింగ్ బిల్లులు తదితర వాటిని పరిశీలించినట్లు హౌసింగ్ ఇన్స్పెక్టర్ దట్టి సూర్యారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సవర వసంత కుమారి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ప్రతినిధి రేఖానవాసు, మాజీ మండల టిడిపి అధ్యక్షుడు అనపాన రాజశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు ఎరుసు శ్రీనివాస్ రెడ్డి,బసవ భాస్కర్ రెడ్డి ,బసవ పరమేశ్వర రెడ్డి , కే. నందేశ్, తోపాటు పంచాయితీ కార్యదర్శి చింతల అప్పారావు తదితరులు ఉన్నారు.

'గణేష్ డ్రగ్స్ డీ అడిక్షన్ సెంటర్'ను సందర్శించిన సీపీ

'యువ సేవ' హరిని అభినందించిన ఐపీఎస్

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

ఏటా వివిధ రూపాల్లో వినాయక మండపాలేర్పాటు చేస్తూ ప్రజలకు సందేశాన్నం దిస్తున్న 'యువ సేవ' ఫౌండేషన్ సేవల్ని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకబ్రత బగ్చీ అభినందించారు. ఆ సంస్థ ఫౌండర్ పీలా హరి ప్రసాద్ ఆధ్వర్యంలో తాటిచెట్లపాలెంలో ఏర్పాటు చేసిన గణేష్ డ్రగ్స్ డీ అడిక్షన్ సెంటర్ మండపాన్ని సీపీ సందర్శించారు. గత 15ఏళ్లగా సమాజానికి సందేశమిచ్చేలా విధంగా వినాయక ప్రతిమల్ని ఏర్పాటు చేస్తున్న హరి బృందాన్ని ఈ సందర్భంగా సీపీ అభినందించారు. విశాఖను డ్రగ్స్ ఫ్రీ సిటీగా చేసేందుకు ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత ప్రవేశ పెట్టిన 100రోజుల ప్రణాళికపై ఈ సందర్భంగా హరి అందరిలోనూ అవగాహన కల్పిస్తున్నారు. విద్యార్థుల్ని డ్రగ్స్‌కు దూరంగా చ్కెనత్యం చేస్తున్నారు. డ్రగ్స్ నిర్మూలనపై విన్నూత రీతిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని ఇప్పటికే కేజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ శివానంద, జనసేన పార్టీ ఉత్తర ఇన్‌చార్జి పసుపులేటి ఉషాకిరణ్, 45వ వార్డు అధ్యక్షుడు తుమ్మల త్రినాథ్ సందర్శించారు. 9రోజుల పూజల అనంతరం భారీ ఎత్తున్న అన్నదానం ఉంటుందని, అనంతరం అనుపోత్సవం ఏర్పాటు చేస్తామన్నారు. మండపంలో ఏర్పాటు చేసిన మూషిక ప్రతిమల్ని కేజీహెచ్‌లోని అడిక్షన్ సెంటర్‌కు అందజేయనున్నట్టు హరి తెలిపారు. కార్యక్రమంలో నరేంద్ర, బాల, పద్మావతి, చిన్నాలోకేష్, రాజు,నాయుడు, మీరా,రత్నం,రవి,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు దుర్గా ప్రసాద్ కు 'భారత సేవా రత్న' అవార్డు

14న బెంగళూరులో స్వీకరణ

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

విక్టరీ మీడియా సంస్థలో పని చేస్తున్న సీనియర్ జర్నలిస్టు దుర్గా ప్రసాద్‌ను మరో అవార్డు వరిం చింది. బెంగళూరుకు చెందిన సోమలరాజు ఫౌండేష న్ ఆయనకు భారత సేవా రత్న అవార్డు ప్రకటిం చింది. ఈ మేరకు ఈ నెల 14న బెంగ ళూరులో జరగనున్న ఆ సంస్థ 12వ వార్షికోత్సవ వేడుకలకు హాజరు కావాలంటూ దుర్గా ప్రసాద్ కు ఆహ్వానం పంపింది. జాతీయ స్థాయిలో జరగనున్న ఆ వేడుకలకు ఇప్పటికే అనేక అవార్డులు సొంతం చేసుకున్న విశాఖ వాసి, సౌమ్యులు, మృధుస్వభావి, మిత భాషి, అందరి వాడిగా పేరు తెచ్చుకున్న దుర్గా ప్రసాద్ ఎంపిక కావడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు. అందు లోనూ ప్రత్యేక అతిథిగా దుర్గా ప్రసాద్ హాజరు కావాలని ఆహ్వానం రావడంపై దుర్గా ప్రసాద్ సహచరులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉంటే కరోనా సమయంలో సంఘాలకతీతంగా ప్రతి జర్నలిస్టుకు తాను సాయం చేశా నని, ఆర్థి కంగా ఇబ్బంది పడిన వారిని ఆదుకున్నానని, తాను చేసిన సేవల్ని గుర్తించే తనకు ఈ అవార్డు ప్రకటించారని దుర్గా ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భం గా సోమలరాజు ఫౌండేషన్ సభ్యులకు కూడా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విచ్చలవిడిగా బెల్ట్‌షాపులు

-భావనపాడు ప్రభుత్వ వైన్ షాప్ నుండి బెల్టుకు తరలింపు- భావనపాడు వైన్ షాప్ సిబ్బందికి కాసుల పంట-ప్రభుత్వం మారిన సిబ్బంది తీరు మారలే- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న సంబంధిత అధికారులు

సంతబొమ్మాళి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

మండలంలో బెల్ట్ షాపులు జోరు విచ్చలవిడిగా కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో నిర్వహించిన మద్యం షాపుల సిబ్బంది మరింత బరితెగించి అదనంగా డబ్బులు తీసుకొని బెల్ట్‌షాపులకు సరఫరా చేస్తున్నారన్న బహిరంగ విమర్శలు వినిపిస్తున్నాయి .భావనపాడులో ప్రభుత్వ వైన్ షాపు ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపు ఏర్పాటు చేసి అధిక ధరలకు విక్రయిస్తూ వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. అయితే బెల్ట్ షాపులకు భావనపాడు ప్రభుత్వ వైన్ షాప్ నుండే ఎక్కువగా మద్యం తరలిస్తున్నట్లు తెలుస్తోంది. అధికారులు సైతం కాసులకు కక్కుర్తి పడి బెల్ట్‌షాపులను మరింత ప్రోత్సహిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు ఒకింత దృష్టి పెట్టి బెల్ట్‌షాపుల నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు. దీంతో కొద్దిమేర గాడిలో పడింది అనుకుంటున్న తరుణంలో మరలా యథావిధిగా తెరుచుకున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రారంభంలో మద్యం షాపులలో పనిచేసే సిబ్బంది అక్రమాలు చేయడానికి కొద్దిగా భయపడ్డారు. అయితే ఇంకా కొత్త మద్యం పాలసీ అమలులోకి తేకపోవడంతో పాత ప్రభుత్వ మద్యం దుకాణాల ద్వారానే అమ్మకాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎలాగూ కొత్త పాలసీ అమలులోకి వస్తే ప్రభుత్వ మద్యం దుకాణాలు ఉండవని, అదే సమయంలో ఎలాగూ తమను మరలా ఉద్యోగాలలోకి తీసుకోరనే ఉద్దేశంతో మరింత బరితెగించి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది . ఈ నేపథ్యంలో బెల్ట్‌షాపులకు సిబ్బందే నేరుగా సరఫరా చేస్తున్నారు. ఒక్కో బాటిల్‌కు రూ.10 నుంచి రూ.20 అదనంగా డబ్బు చేసుకుంటున్నారు. దీంతో బెల్ట్ షాపులలో రాత్రి, పగలు తేడా లేకుండా మద్యం లభిస్తోంది. బెల్టు షాపుల్లో సంబంధిత అధికారులకు భారీగా ముడుపులు మడుతున్నట్లు వినికిడి. విచ్చల విడిగా బెల్ట్ షాపుల్లో మద్యం విక్రయాలు కొనసాగుతుండగా అటు పోలీసులు ఇటు సంబంధిత శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు బహిరంగంగా విమర్శిస్తున్నారు . బెల్ట్‌షాపుల నిర్వాహకులు ఒక్కో బాటిల్‌కు కనీసం రూ.50చొప్పున అదనంగా వసూలు చేస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా విచ్చలవిడిగా మద్యం దుకాణాలలో మద్యం అమ్మకాలు జరుగుతుండడం, అదనంగా డబ్బులు వసూలు చేయడంపట్ల పలువురు మహిళలు విమర్శిస్తున్నారు . అయితే కొన్ని గ్రామాలలో బెల్ట్ షాపు ఏర్పాటు చేసేందుకు వేలమేస్తున్నట్లు, గ్రామ పెద్దలే కలిసి గ్రామ అభివృద్ధికి కొంత సొమ్ము ఇవ్వాలని తీర్మానాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మండలంలో ఏ గ్రామాలలో వేలం వేశారన్న పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఏదేమైనా బెల్ట్ షాపులపై ప్రత్యేకంగా నియమించిన శాఖల అధికారులు చర్యలు చేపట్టి బెల్టు బాబుల బెల్ట్ తీయాలని పలువురు కోరుతున్నారు.

శుచి, రుచికరమైన ఆహారాన్ని అందించాలి

– వినియోగదారుల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి

– రాజా దర్బార్ మిలటరీ హోటల్‌ను ప్రారంబించిన ఎమ్మెల్యే శంకర్

శ్రీకాకుళం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

నేటి పోటీ ప్రపంచంలో ప్రజలు ఎక్కువగా హోటల్ ఫుడ్‌లపైనే ఆధారపడుతున్నారని, వారికి రుచి, శుచికరమైన ఆహారాన్ని అందించి వారి నమ్మకాన్ని నెలబెట్టుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ హోటల్ యాజమానులకు సూచించారు. నగరంలోని పాతబస్టాండ్‌లో రొనంకి యుగంధర్ ఆధ్వర్యంలో ప్రారంభించిన రాజా దర్బార్ మిలటరీ హోటల్ ను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో అనేక హోటల్ ఉన్నప్పటికీ కస్టమర్లను ఆకట్టుకునే విధంగా ఆహార పదార్థాలు అందజేయాలని చెప్పారు. కస్టమర్లతో మర్యాదపూర్వకంగా మసలుకుంటే ఏ వ్యాపారమైన దినదినాభివృద్ధి చెందుతుందని సూచించారు. శ్రీకాకుళం నియోజకవర్గంలోని పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు నగరానికి వివిధ పనులపై వస్తూ హోటళ్లలో భోజనాలు చేస్తున్నారని, కావున వారికి కావల్సిన ఆహారాన్ని సకాలంలో అందజేసి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు టిడిపి తెలుగు యువత జిల్లా అధ్యక్షులు మెండ దాస్ నాయుడు, టిడిపి నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, కోర్ను ప్రతాప్,కూటమి నాయకులు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

వి.ఏ.ఏలు స్వాహా చేసింది 21 లక్షలు.?

వసూలైంది11లక్షలు.రావాల్సింది 10లక్షలు..!

– అధారాలివిగో! చర్యలు తీసుకోండి..!

– నిజాలు నిగ్గు తేల్చాల్సిందేనని రైతులు డిమాండ్..!

మెరకముడిదాం, ఆగస్టు 11, మేజర్‌న్యూస్:

ఒకటి కాదు.రెండు కాదు ఏకంగా 8 సచివాలయాల పరిధి లో సుమారు 21లక్షలు వరకూ రెండేళ్లగా ఎరువులు అమ్మకం చేసిన సొమ్ము దుర్వినియోగం చేసినట్లు ఆధారాలతో కూడిన ఆరోపణలు వి.ఏ.ఏ లు ఎదుర్కొంటున్నారు .విశ్వస నీయ సమాచారం మేరకు సుమారు 21 లక్షలు ప్రభుత్వ సొమ్ము దుర్వినియోగం అయినట్లు తెలుస్తోంది. నిధులు దుర్వినియోగం అయిన పంచాయితీల వివరాలు ఇలా ఉన్నాయి. అందిన సమాచారం మేరకు మాత్రమే ఈ వార్తా కథనం ధ్యారా తెలిజేయడం జరిగింది. గర్భాం 1 -2 సచివాలయాలలో సుమారు 5 లక్షలు, రామాయవలసలో 3 లక్షల 30 వేలు, బుదరాయవలస లో 2 లక్షలు, 10.20 రూపాయిలు వి.ఏ.ఏ ల నుండి రికవరీ కావాల్సి ఉంది. సంవత్సరాలుగా వ్యవసాయ అధికారిని చర్యలు శూన్యం. రికవరీ పై ఏ.ఓ అలసత్వం పై ఏ.డి, జే.డి.ఏలు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వచ్చినా,వారు స్పందించలేదు. ఇదిలా ఉండగా గొల్లలవలస, ఇప్పలవస సచివాలయం లలో 4 లక్షల 50 వేలు, కొండలావేరు,ఉత్తరావల్లి సచివాలయం లలో 6 లక్షలు 70 వేలు దుర్వినియోగం కాగా, ఆ సొమ్మును ఆయా వి.ఏ.ఏ.లు స్వచ్ఛందంగా రికవరీ కట్టేసారు. రెండు సంవత్సరాల నుండి ఈ నిధులు దుర్వినియోగం జరుగుతున్నా, ఎందుకు చర్యలు తీసుకోలేదని అనుమానాస్పదంగా ఉంది. ఏ.ఓ,విలేజ్ అగ్రికల్చర్ అధికారులతో లాలూచీ,పడి అయినా ఉండాలి, లేదా ప్రజా ప్రతినిధుల ఒత్తిళ్లు అయినా,ఏ.ఓ పై ఉండాలి. రెండు సంవత్సరముల కిందట మొదలైన ఈ ఎరువులు అమ్మకం చేపట్టిన ఆ సొమ్ముతో ఉడాయించిన వారిపై మొదట్లో "ఒక్కరిపై" చర్యలు తీసుకొని ఉంటే, రెండోది జరిగేది కాదని రైతులు, ఇక్కడ వ్యవసాయ అధికారి పై ఆరోపణలు చేస్తున్నారు. సుధీర్ఘకాలం పాటు జరుగుతున్న ఈ నిధులు గోల్ మాల్ పై నూటికి, నూరు శాతం అధికారులు, నిర్లక్ష్యం, ఉందని స్పష్టంగా తెలిస్తోంది.ఇక్కడ వ్యవసాయ అధికారులకు,"నాడూ, నేడూ ప్రజా ప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని విమర్శలు ఉన్నాయి. రెండు సంవత్సరముల నుండి ఎన్నో విమర్శలు ఎదుర్కొంటున్న మెరకముడిదాం మండల వ్యవసాయ అధికారి స్పందించి ఉండాలి. రెండేళ్ల కిందట అప్పటి మంత్రి బొత్స సత్యనారాయణ ఆదేశాలును బేఖాతరు చేసిన ఘటనలూ ఉన్నాయి. ఇదే విషయం 2022 అక్టోబరు 1వ తేదిన "మంత్రి బొత్స ఆదేశాలు బేఖాతరు." అంటూ మేజర్ సూర్య లో వ్యవసాయ అధికారులపై వార్త కథనం వెలువడింది కూడా. ఆ తరువాత ఈ క్రాప్ లోనూ,ఎరువులు అమ్మకం లో డీలర్లు కు సహకరించిన వైనం పై పలు వార్తా కథనాలు వెలువడ్డాయి. ఏ. ఓ పై చర్యలు తీసుకోడానికి, ఇటు చీపురుపల్లి డివిజనల్ ఏ. డి కోటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ కాయింట్ డైరక్టర్ అగ్రికల్చర్ వారు ఎందుకు ఉదాసీనంగా వ్యవహరిస్తున్నది వేయి డాలర్లు ప్రశ్న. వీరి నిర్లక్ష్యం,ఉదాసీనంతో భవిష్యత్ లో మరిన్ని తప్పుడు పనులకు వి.ఏ.ఏ లకు ఊతం ఇచ్చే అవకాశం లేక పోలేదని పలువురు రైతులు అభిప్రాయం. ఏడాది కాలం కిందట ఏ.డి, జే.డి.ఏ అప్పట్లో "మేజర్ న్యూస్" వార్తా కథనాలు పై చీపురుపల్లి ఏ.డి కార్యాలయలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోకుండా మిన్నకుం డి పోయిన సంఘటనలూ ఉన్నాయి.ఈ నిధులు గోల్ మాల్ వలన కొన్ని పంచాయితీలకు ఎరువులు రాకుండా పోయాయని,అలాంటి పరిస్థితిలోనే గర్భాం మెజరు పంచాయితీ కి పక్క పంచాయితీల నుండి తెచ్చుకొనే పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా ఏ.డి, జేడీఏ స్పందించి పారదర్శక విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, అలాగే స్థానిక శాసన సభ్యులు కిమిడి.కళా వెంకటరావు గారు దీనిపై స్పందించి,బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు ఎరువుల బాధిత రైతులు కోరుతున్నారు.

యోగా మనిషికి దేవుడిచ్చిన గొప్ప వరం

: భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

భీమునిపట్నం ,సెప్టెంబర్ 11 ,మేజర్‌న్యూస్:

యోగ సకలజనుల సమ్మేళనమని, మనిషి సంపూర్ణ ఆరోగ్య వికాసానికి నాంది పలుకుతుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. విశాఖ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్, ఆంధ్రప్రదేశ్ యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో 49వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యోగా స్పోర్ట్స్ చాంపియన్ షిప్ - 2024 పోటీలకు సంబందించిన పోస్టర్లు విశాఖలో ఉన్న గంటా శ్రీనివాసరావు నివాసంలో విడుదల చేసారు. ఈనెల 14,15 తేదీలలో రెండురోజుల పాటు భీమిలిలో ఉన్న సన్ స్కూల్ ఆవరణలో ఈ పోటీలు నిర్వహిస్తారు. దీనికి సంబందించిన కార్యనిర్వాహక టీమ్ సమక్షంలో పోస్టర్ ఆవిష్కరణ చేసిన అనంతరం గంటా మాట్లాడుతూ మనిషి దైనందిన జీవితంలో యోగ ఒక భాగం కావాలని అన్నారు. పిల్లలకు చిన్న వయసు నుండే యోగాపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచే విధంగా ప్రోత్సహించాలని అన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ పోటీల ప్రారంభోత్సవానికి తప్పకుండా హాజరవుతానని గంటా అన్నారు. ఇంతమంచి కార్యక్రమాన్ని నిర్వహించుటకు ముందుకు వచ్చిన నిర్వాహకులను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు పోటీలకు సంబంధించిన వివరాలు తెలియజేసారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 13 జిల్లాల నుండి సుమారుగా 500 మంది ఈ పోటీల్లో పాల్గొంటారని అన్నారు. వీరితో కోచ్ లు, రిఫరీలు కూడా పాల్గొంటారని అన్నారు. రెండురోజుల పాటు జరిగే ఈ పోటీలకు భీమిలిలో ఉన్న సన్ స్కూల్ ఆతిధ్యం ఇస్తుందని తెలిపారు. వయస్సుల వారీగా మొత్తం 11 బ్యాచ్ లు ఉంటాయని, సబ్ జూనియర్స్, జూనియర్స్, వెటరన్ వారీగా పురుషులు, స్త్రీలను వేర్వేరు టీమ్ లుగా ఎంపిక జరుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే ఈ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారిని జాతీయస్థాయిలో జరిగే పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు చేతులమీదుగా ప్రారంభించడం జరుగుతుందని, అడిగిన వెంటనే కాదనక తప్పకుండా వస్తామని చెప్పారని సార్ కి ధన్యవాదములు అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, డా. యు. రామరావు, ఎన్. శ్రీనివాసరావు, జె.డి.చక్రవర్తి, కె. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆరిలోవ స్టేషన్‌లో రౌడీషీట్

విశాఖపట్నం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో నరవ అప్పారావు (29) అనే వ్యక్తిపై ద్వారకా ఏసీపీ ఎస్.రాంబాబు ఆధ్వర్యంలో ఇటీవల రౌడీషీట్ తెరిచారు. అప్పారావుపై వరుసగా ఐదు పోలీస్ కేసులు నమోదు కావడంతో ఆయనపై రౌడీషీట్ తెరిచినట్టు పోలీసులు చెబుతున్నారు. చినముషిడివాడలోని ఎస్‌సీబీసీ కాలనీకి చెందిన నరవ అప్పారావు ఒడిశాలోని ఓ కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలో పని చేస్తున్నారు. ఆయనపై 2023లో ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో ఓ కేసు నమోద్కెంది. కాగా, కొద్దిరోజుల వ్యవధిలోనే మళ్లీ అదే పోలీస్ స్టేషన్‌లో మరో కేసు కూడా నమోద్కెంది. అనంతరం మహిళా పోలీస్ స్టేషన్‌లో ఓ కేసు, సైబర్ క్రైం పోలీస్ స్టేషన్‌లో ఓ కేసు, శ్రీకాకుళం జిల్లాలోని లావేరు పోలీస్ స్టేషన్ పరిధిలో మరో కేసు నమోదయ్యాయి. దీంతో ఆరిలోవ సీఐ ప్రతిపాదన మేరకు నరవ అప్పారావుపై స్థానిక ఏసీపీ రాంబాబు ఇటీవల రౌడీషీట్ తెరిచి సంబంధిత వివరాల్ని ఆయా విభాగాల అధికారులకు పంపించారు.

గుడ్డిపలో నిలిచిపోయి

భూలోకమ్మ ఆలయ నిర్మాణ పనులు ప్రారంభం

రావికమతం, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

మూడు వేల క్రితం నిధులు లేక నిలిచి పోయిన గుడ్డి గ్రామ దేవత భూలోకమ్మ ఆలయ నిర్మాణ పనులు బుధవారం తిరిగి ప్రారం భమయ్యాయి. నిధలు లేని కారణంగా ఈ ఆలయ మండపం పనులు నిలిచిపోయయి ప్రపంచంలో గొప్ప ఎంపీటీసీ గెంజి సూర్యనారాయణ ప్రాదేశిక నియోజకవర్గం అభివృద్ధి నిధుల నుంచి మండప నిర్మాణానికి 2 లక్షల రూపాయలను కేటాయి ంచారు. దీంతో పనులు ప్రారంభమయ్యాయి. త్వరలో మండపం నిర్మాణం పూర్తి చేసుకొని అమ్మవారి విగ్రహం కూడా నిర్మించుతామని గుడ్డిప గ్రామస్తులు తెలిపారు.

వరద బాధితులకు విరాళాల సేకరణ

బాధితులను ఆదుకునేందుకు ముందుకు రావడం అభినందనీయం

- కురుపాం శాసనసభ్యులు తోయక జగదీశ్వరి

- అరుకు టిడిపి కార్యనిర్వాహ కార్యదర్శి విజయవాంకుశం పది వేలు విరాళం

గరుగుబిల్లి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

విజయవాడ వరద బాధితులను ఆదుకునేందుకు గరుగుబిల్లి మండలానికి చెందిన పలువురు ముందుకు రావడం ఆనందంగా ఉందని కురుపాం నియోజకవర్గ శాసనసభ్యులు తోయక జగదీశ్వరి అన్నారు. విజయవాడ వరద బాధితులకు మండల పరిధిలోని లఖనాపురం గ్రామంలో బుధవారం విరాళాలు సేకరించారు. విరాళాలు సేకరణ కార్యక్రమమును కురుపాం శాసనసభ్యులు జగదీశ్వరి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆరుకు పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి ఎం బి విజయవాంకుశం పది వేల రూపాయలు, టి గంగబాబు 10 వేల రూపాయలు, తోపాటు గ్రామానికి చెందిన కొంతమంది యువకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి 6500 రూపాయలు నగదును అందజేశారు. విజయవాడ వరద బాధితులను ఆదుకోవటానికి అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు అక్కేన మధుసూదనరావు, ఎం పురుషోత్తం నాయుడు, ఎం సింహాచలంనాయుడు, కోట సుమన్, డొంకాడ రామ కృష్ణ, బొంగు సురేష్, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు సమయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలి

మండల విద్యుత్ శాఖ ఏఈ బొంతాడ శంకర్రావు వెల్లడి

– కరెంటు స్విచ్ బోర్డులను తడిచేతులతో ఆన్ చేయవద్దు

గరుగుబిల్లి, సెప్టెంబర్ 11, మేజర్‌న్యూస్:

తుఫాన్ కారణంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఇంట్లో ఉన్న విద్యుత్తు స్విచ్ బోర్డులను తడి చేతులతో ఆన్, ఆఫ్, చేయవద్దని మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ బొంతాడ శంకర్రావు కోరారు. మండల కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయంలో బుధవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. చిన్న పిల్లలను కరెంట్ వస్తువులను తాకకుండా చూసు కోవాలని పేర్కొన్నారు. ఇంటి వైర్లు తెగినా లేదా జాయింట్ లు తెగి నట్లయితే తక్షణమే విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాల్సి ఉందని తెలిపారు. ఇంటి పరిసరాలలో విద్యుత్ స్తంభాలు చెట్లు మీద పడినట్లయితే సమీపంలోని విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా పొలంలో మోటార్లు ఏర్పాటు చేసుకున్న రైతులు వర్షాలు కురుస్తున్నందువల్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏ ఈ శంకరరావు తెలిపారు. వర్షాలు కురుస్తున్నందువల్ల తీసుకోవలసిన జాగ్రత్తలపై ఇప్పటికే గ్రామస

గ్రంథాలయం వార్షిక తనిఖీ

– సంతృప్తి వ్యక్తం చేసిన సంస్థ కార్యదర్శి కుమార్ రాజు

నరసన్నపేట, సెప్టెంబర్ 11, మేజర్న్యూస్:

నరసన్నపేట పట్టణంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. కుమార్ రాజు వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం రికార్డులను పరిశీలించారు. గ్రంథాలయ నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేస్తూ రాబోయే పోటీ పరీక్షల కొరకు పాఠకులకు అవసరమైన పుస్తకాలను జిల్లా గ్రంథాలయ సంస్థ ద్వారా త్వరలో సరఫరా చేస్తామని ఈ సందర్భంగా అన్నారు. శ్రీ గురు రాఘవేంద్ర ఇన్స్టిట్యూట్ సంద్యాల వారు గ్రంథాలయాలకు అందించిన పుస్తకాలను ఆవిష్కరించిన గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కుమార్ రాజు. నరసన్నపేట గ్రంథాలయంను పాఠకులు చక్కగా వినియోగించుకుంటున్నారని, గ్రంథాలయ అధికారి పనితీరు, గ్రంథాలయ నిర్వహణపై సంతృప్తిని వ్యక్తంచేశారు. నరసన్నపేట గ్రంథాలయ అధికారి ఎస్ చాయ రతన్, గ్రంథాలయ సిబ్బంది పాఠకులు పాల్గొన్నారు.

ఐటీ డి ఏ ద్వారా అందిస్తున్న పథకాలును

గిరిజలు సద్వినియోగం చేసుకోండి

ఐటీ డి ఏ పి ఓ యశ్వంత్ కుమార్ రెడ్డి

సీతంపేట, సెప్టెంబర్ 11, మేజర్న్యూస్:

పైనాపిల్ పంటలో మారిషస్ అనే కొత్త రకం పైనాఫిల్ మొక్కలను సీతంపేట, భామిని మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రవేశపెట్టడంలో భాగంగా బుధవారం కీసరజోడు, దిబ్బగూడ గ్రామాల్లో గిరిజన రైతులకు మారిషస్ పైనాఫిల్ మొక్కలను ఐటిడిఎ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి బుధవారం పంపిణీ చేశారు.ఎస్ ఏ టూ టి ఎస్ ఎస్ పథకాల్యూ క్రింద 90 శాతం రాయితీతో గిరిజన రైతులకు ఈ మొక్కలను పంపిణీ చేశారు. ఒక్కో రైతుకి ఎకరాకి 8000 పైనాపిల్ మొక్కలను పంపిణీ చేశారు.పీవో మాట్లాడుతూ ఐటిడిఎ ద్వారా కల్పిస్తున్న పథకాలను గిరిజన రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మారిషస్ రకం పైనాఫిల్ సాగు ద్వారా అధిక ఆదాయం పొందవచ్చని అన్నారు. సీతంపేట, భామిని మండలాల్లో 110 ఎకరాల్లో ప్రయోగాత్మకంగా ఈ మారిషస్ రకం మొక్కలను ప్రవేశపెడుతున్నట్లు పీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గీతాంజలి, పీహెచ్ వో ఎస్.వి.గణేష్, హెచ్ వో జయశ్రీ, ప్రజా ప్రతినిధులు సవర తోట మొఖలింగం, స్థానిక సర్పంచ్, అగ్రికల్చర్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బేబీ నాయన పిలుపుతో

ఏపీ సీఎం సహాయనిధికి చేరుతున్న విరాళాలు

బొబ్బిలిరూరల్, సెప్టెంబర్11, మేజర్న్యూస్:

బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు బేబినాయన విజయవాడ వరదల కారణంగా బాధితులను ఆదుకునేందుకు సహాయం చేయాలని పిలుపునిచ్చారు.ఈ మేరకు బుధవారం బొబ్బిలి మండలం జె.రంగరాయపురం సర్పంచ్ కునుకు రాధ, సర్పంచ్ ప్రతినిధి కునుకు రమణ గారు రూ20,000/- బాడంగి మండలం, వీరసాగరం వాస్తవ్యులు గండి శ్రీకాంత్ గారు రూ10,500/- బొబ్బిలి మండ లం ముత్తావలస వాస్తవ్యులు పిల్లా చంద్రమౌళి వారి తండ్రిగారైన పిల్లా శంకర్రావు తో రూ10,000/- లను విజయవాడ వరద బాధితుల సహాయార్థం తమ వంతు గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధి కొరకు ఎమ్మెల్యే శ్రీ ఆర్.వీ.ఎస్ .కే.కే.రంగారావు (బేబీ నాయన)కి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీసులో అందజేసారు.

ఘనంగా నాయుడు కాలనీలో అన్నదాన కార్యక్రమం

బొబ్బిలి, సెప్టెంబర్ 11, మేజర్న్యూస్:

బొబ్బిలి పట్టణం నాయుడు కాలనీ లో బుధవారం అన్న దాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు వినాయక చవితి ఉత్స వాల సందర్భంగా అన్నదాన కార్యక్ర మం నిర్వహి చడం జరిగింది అని కాలనీ వాసులు బలగ సాయి కృష్ణ,గంట సత్యనారాయణ, తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోషకాహార మాసోత్సవాలు

లక్కవరపుకోట, సెప్టెంబర్ 11, మేజర్న్యూస్:

మండలంలో ని ఎల్ కోట అంగన్వాడీ కేంద్రం 5 లో బుధవారం సూపర్ వైసర్ బాగ్యలక్ష్మి ఆధ్వర్యములో ఘనముగా నిర్వహించారు ఈ సందర్భంగా బాలింతలు గర్భిణీలకు పోషకాహారం తీసుకోవడము వలన కలిగే ఆరోగ్య లాభాలను తెలియజేసినట్లు ఆమె తెలిపారు మండలములో అన్ని అంగన్వాడీ కేంద్రాలలో ఈ పోషకాహార ఉత్సవాలు నిర్వహిస్తున్నామని గర్భిణీలకు సీమంతాలు నిర్వహించి పోషకాహారం తప్పని సరిగా తీసుకోవాలని అంగన్వాడీ కేంద్రాల ద్వారా ఇచ్చే ఆహారాన్ని తప్పక స్వీకరించాలని సూచించినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమములో భాగంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించినట్టు ఆమె తెలిపారు కార్యకర్త రామలక్ష్మి ఆయా బాలింతలు గర్భిణీలు పాల్గొన్నారు.

13న తెర్లాం మండల సర్వ సభ్య సమావేశం

తెర్లాం, సెప్టెంబరు 11, మేజర్న్యూస్:

ఈ నెల 13 న తెర్లాం మండల సర్వ సభ్య సమావేశం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో జరుగ నుందని ఎం.పి.డి.వో ఎస్.రామ కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎం.పి.పి. నర్సుపల్లి ఉమా లక్ష్మి అధ్యక్షతన జరుగనున్న సమావేశానికి బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ ఆర్ రంగారావు (బేబి నాయన) జెడ్.పి. చైర్మన్ మజ్జీ శ్రీనివాస రావు (చిన్న శ్రీను) హాజరు కానున్నట్లు తెలుస్తోంద నీ అందుకు మండల ఎం.పి.టి.సి లు సర్పంచులు హాజరై విజయ వంతం చేయాలని ఆయన కోరారు.

పేదల బియ్యం...పక్కదారి!

– ఇలా తీసుకొని అలా అమ్మేస్తున్నారు–
యథేచ్ఛగా కొనుగోలు చేస్తున్న వ్యాపారులు–
దర్జాగా తరలించి మిల్లులలో రీసైక్లింగ్.

నరసన్నపేట, సెప్టెంబర్ 11, మేజర్న్యూస్:

పేద ప్రజలకు అందజేసే పేదల బియ్యం అవసరం లేని వారికి అందజేయడంతో ఆ బియ్యం పక్కదారి పడుతుంది. ప్రభుత్వ పాలసీలలో లోపాలను ఆసరాగా చేసుకుని తెలుపు రేషన్ కార్డు కలిగిన వారందరూ ప్రభుత్వం సరఫరా చేసే ఉచిత బియ్యాన్ని తీసుకొని వ్యాపారులకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇలా కొనుగోలు చేసిన బియ్యాన్ని అధికరేట్లకు అమ్ముకొని వ్యాపారులు సొమ్ము చేసుకోవడం ప్రతినెలా పరిపాటిగా మారింది. తినని వాళ్లకు బియ్యం సరఫరా చేసే ప్రభుత్వానిది తప్పో! ఉచితంగా బియ్యం తీసుకుని అమ్ముకుంటున్న వాళ్ళది తప్పో! చూసి చూడనట్టు వ్యవహరిస్తున్న అధికారులకు తప్పు! అదే బియ్యాన్ని మిల్లులో రీసైక్లింగ్ చేసి మళ్లీ మార్కెట్లో అమ్ముతున్న మిల్లర్లు తప్పో! దానినే కొనుక్కుంటున్న ప్రజలది తప్పో! ఆ భగవంతుడికే తెలియాలి. యదేచ్ఛగా జరుగుతున్న ఈ అక్రమ వ్యాపారంలో పాత్రధారులు ఎందరో సూత్రధారులు ఎందరో. నరసన్నపేట, పోలాకి మండలాల పరిధిలో బహిరంగంగానే రేషన్ బియ్యం అమ్మకము కొనుగోలు జరుగుతూ ఉన్నా,చూసి చూడనట్టుఅధికారులు వ్యవహరిస్తూ ఉండడంతో ఈ అక్రమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతుంది. పేద ప్రజలకు ఆహారానందించాలని ఉద్దేశంతో సరఫరా చేస్తున్న ఉచిత రేషన్ బియ్యం పక్కదారి పట్టడం ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ. ఉచిత రేషన్ బియ్యాన్ని అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకొని వారి కార్డులను రద్దు చేస్తే దీనిపై నియంత్రణ సాధ్యపడవచ్చు.

రేషన్ కార్డు మంజూరి వ్యవస్థలో లోపాల కారణంగాఅందరికీ తెలుపు రేషన్ కార్డు మంజూరు చేయడంతో పేదల బియ్యం పక్కదారి పడుతుంది. బిపిఎల్ అనే అర్హాన్ని మార్చి లక్షాధికారులు కోటీశ్వరులు ఆ రేషన్ బియ్యాన్ని పొందేందుకు ప్రయత్నంలో సఫలీకృతులు అవుతున్నారు. నరసన్నపేట పట్టణంలో ఉన్న ప్రజలలో 95% ఆ రేషన్ బియ్యాన్ని ఉపయోగించకుండా అమ్ముకున్న వాళ్లే కనిపిస్తున్నారు. తినని బియ్యాన్ని సరఫరా చేస్తున్న ప్రభుత్వానిది తప్పుగా ప్రజలు భావిస్తున్నారు. ఆ బియ్యాన్ని మేము తినలేము అంటూ అమ్ముకుంటున్నారు. అదే బియ్యాన్ని రీసైక్లింగ్ చేసి అధిక ధరలకు విక్రయిస్తే మళ్లీ తింటున్నారు. అధిక ధరలతో మార్కెట్లో బ్రాండ్లు పేరిట బియ్యాన్ని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్న మిల్లర్లు ఎందరో. ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగపరుస్తూ ప్రజలను మోసం చేస్తున్న ఈ వ్యాపారులపై కఠిన చర్యలకు ఉపక్రమిస్తే ఈ దోపిడీని కొంతవరకైనా అరికట్టవచ్చు. పేద ప్రజల ఆహార భద్రత కోసం ప్రవేశపెట్టిన ఉచిత రాసిన బియ్యం పథకాన్ని సద్వినియోగపరచవచ్చు.

కోట్ల విలువ గల భూమి అన్యాక్రాంతం పై దర్యాప్తు చేపట్టాలి

ఈ అన్యాక్రాంతం పై పలువురు అధికారులు హస్తం: బొబ్బిలి అంబేద్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సాంబయ్య

బొబ్బిలి, సెప్టెంబర్ 11, మేజర్న్యూస్:

బొబ్బిలి లో అత్యంత కోట్ల విలువ గల సిబిఎం బాలికల ఉన్నత పాఠశాల స్థలం ను అన్యాక్రాంతం పై తక్షణమే దర్యాప్తు చేపట్టాలని అంబేద్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సోరు సాంబయ్య తెలిపారు.ఈ మేరకు బుధవారం బొబ్బిలి తహసీల్దార్ ఎం శ్రీను కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొబ్బిలి పట్టణం లో సుమారు 110 సంవత్సరములు చరిత్ర కలిగిన సిబిఎం బాలికల ఉన్నత పాఠశాల స్థలం సుమారు 1ఎకరం 20సెంట్లు భూమి నీ సిబిఎం ట్రస్ట్ కాకినాడ వారు బొబ్బిలి లో ఉన్న వైస్సార్సీపీ నాయుకులు తూముల భాస్కరరావు కు అన్యాక్రాంతం చేయటం జరిగింది. 2023లో సుమారు 9నెలలు క్రితం విజయనగరం జిల్లా చీపురుపల్లి లో సడి సప్పుడు లేకుండ డాక్యుమెంట్ నెంబర్ 5671/2023లో రిజిస్ట్రేషన్ చేయటం జరిగింది. టైటిల్ డీడ్ ప్రకారం 20సెంట్లు స్థలం 1558.9 చదరపు గజాలు గజలలోకి మర్చి రిజిస్ట్రేషన్ చేయటం లో బొబ్బిలి సబ్ రిజిస్టరు, అప్పటి బొబ్బిలి తహసీల్దార్, బొబ్బిలి ఆర్డీవో ,చీపురుపల్లి సబ్ రిజిస్టర్ యొక్క హస్తం ఉన్నదని చెప్పవచ్చు. బొబ్బిలి సిబిఎం చర్చి కి సంస్థకు సంబందించి కొన్ని వేల మంది ఉన్నప్పటికీ ఎవరి కి ఏరకమైన ఇన్ఫర్మేషన్ ఇవ్వకుండా సిబిఎం సంస్థ వారు రహస్యంగా రిజిస్ట్రేషన్ చేయటం వెనుక అనేక మంది వైస్సార్సీపీ పెద్దలు హస్తం ఉన్నదని చెప్పవచ్చు. సుమారు100కోట్లు విలువ చేసే భూముల ను కోమాటపల్లి లో ఉన్న పనికిరాని విలువ లేని భూములు తో బాధలయింపు చేసాము. కొనుగోలు చేయలేదు అని పత్రిక ముఖముగా తూముల భాస్కరరావు చెప్పటం సిగ్గుచేటు. అప్పటి బొబ్బిలి మున్సిపల్ చైర్మన్ గా ఉండగా చెరువులు ప్రభుత్వ భూములు ఆక్రమించుకొని కోట్లకు పడగలు ఎత్తిన వ్యక్తి. పేద ప్రజలకు విద్యనందించే ప్రభుత్వ ఎయిడెడ్ పాఠశాలను కారు చావుకగా కొనుగోలు చేయటం చాలా నేరం. గత 100 సంవత్సరములు పైబడి పేద బాలికల కు విద్య అందించుచున్న ఇలాంటి సిబిఎం బాలికల ఉన్నత పాఠశాలను సిబిసిఎన్ సం స్థ వారు అమ్మడాని కి గాను తూముల భాస్కరరావు కొనటానికి గాని ఎలాంటి హక్కులేదనే విషయం లో తగు విచారణ జరిపి సదరు రిజిస్ట్రేషనులు రద్దు పరుస్తారని శ్రీవారిని సవినయం గా కోరుచున్నాను.

ధ్వంసమైన బీటి రోడ్డును మరమ్మతు చేయకుంటే ఆందోళన

అరకులోయ, సెప్టెంబర్ 11, మేజర్న్యూస్:

ఇటీవల ధ్వంసమైన కరకవలస బీటి రోడ్డును వెంటనే మరమ్మతు చేయకపోతే ఆందోళన చేపడుతామని అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ హెచ్చరించారు. మండలంలోని గన్నెల, బొండం గ్రామపంచాయతీలకు చెందిన పలు గ్రామాల గిరిజనుల అభ్యర్థన మేరకు ఆదివాసి గిరిజన సంఘం నాయకుడు ధ్వంసమైన బీటి రోడ్డును క్షుణ్ణంగా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు. బాలదేవ్ మాట్లాడుతూ గన్నెల కూడలి నుంచి కరకవలస రైల్వే స్టేషన్ వరకు గల బీటీ రోడ్డు పూర్తిగా ధ్వంసమైందని ఆయన చెప్పారు.ఈ బీటి రోడ్డు ధ్వంసం కావడంతో గిరిజనులకు రవాణా సదుపాయం కొరబడడంతో వారంతా తీవ్ర అవస్థలు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కరకవలస రైల్వే రెండో లైన్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టిన ఆర్ ఎస్ ఆర్ తుమ్బత్ కంపెనీల గుత్తేదారు బీటి రోడ్డును ధ్వంసం చేశారని ఆయన తెలిపారు. టెండర్ ద్వారా రైల్వే పనులు చేపడుతున్న ఈ కంపెనీ అనాలోచిత కారణంగా బీటి రోడ్డు నాశనమైందని ఆయన మండిపడ్డారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాలకు బీటి రోడ్డుపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహించడంతో రోడ్డు అస్తవ్యస్తంగా తయారయిందని ఆయన వాపోయారు. కరకవలస బ్రిడ్జి వద్ద కొండపై నుంచి జారి వచ్చే మట్టి రోడ్డుపై పేరుకుపోవడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఈ మేరకు రక్షణ గోడ నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. రైల్వే గుత్తేదారు వ్యవహారంతో ఈ రహదారి అధ్వానంగా తయారవ్వడం వల్ల రేగ, రంగినిగుడ, కరకవలస, జయంతివలస, కొలియగుడ, కొత్తవలస, అనంతగిరి మండలంలోని 10 గ్రామాల గిరిజనులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్టు పొద్దు.బాలదేవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండలశాఖ నాయకులు, పలు గ్రామాల గిరిజన పెద్దలు జి. బుజ్జిబాబు, డొంబు, శిబో,రాజు, దయానిధి, శౌగన్,కృష్ణ, అప్పారావు, బుజ్జి,రవి,సుంకర,పండు తదితరులు పాల్గొన్నారు.

ఏ ఎన్ ఎం లకు పదోన్నతులు అన్యాయం

– కౌన్సెలింగ్ రద్దు చేయాలి– నర్సుల స్ట్రగుల్ కమిటీ
రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సూర్య కళ

బురుజుపేట, సెప్టెంబర్ 11, మేజర్న్యూస్:

రాష్ట్రంలోని వివిధ ఆస్పత్రులలో పనిచేస్తున్న కాంట్రాక్టు నర్సులను రెగ్యులర్ చేయాలని కాంట్రాక్టు నర్సు గదచిన ఆరు రోజులుగా నిరసన తెలియజేస్తున్నారు. వన్ టౌన్ బురుజు పేట విక్టోరియా ఆస్పత్రి వద్ద నర్సుల స్ట్రగుల్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన జరిగింది. ఇక్కడ కాంట్రాక్ట్ నర్సులు బుధవారం ఆరో రోజు కూడా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా నర్సుల స్ట్రగుల్ కమిటీ స్టేట్ కార్య నిర్వాహక సభ్యురాలు కే.సూర్య కళ, తదితరులు, నాయకులు మాట్లాడుతూ, ఈ నెల 11న ఏఎన్ఎం లకు స్టాఫ్ నర్సుగా పోస్టింగ్ ఇస్తూ నిర్వహించే కౌన్సిలింగ్ ను నిలిపివేయలన్నారు. లేని పక్షంలో తమ నిరసనలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటివరకు విధులకు ఆటంకం కలిగించకుండా శాంతియుతంగా అతి తక్కువ మందితో నిరసన వ్యక్తం చేస్తున్నామన్నారు. కాంట్రాక్టు నర్సులకు తెలుగు శక్తి చొరవతో కూటమి ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆశాభావంతో ఉన్నామని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన కార్యదక్షత పై తమకు నమ్మకం ఉందని ఖచ్చితంగా కాంట్రాక్టు నర్స్ లను స్టాఫ్ నర్సులుగా రెగ్యులర్ చేస్తారని భావిస్తున్నామన్నారు. ఒకవేళ ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతేరాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. ఏది ఏమైనప్పటికీ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ, సంక్షేమ శాఖ ఇటీవల జారీ చేసిన జీవో నెంబర్ – 115 ను తక్షణమే రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. విక్టోరియా ఆస్పత్రితో పాటు, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 11,500 మంది నర్సులు మేల్,ఫీమేల్ కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్నారన్నారు. నర్సింగ్ విద్యలో మూడు సంవత్సరాల డిగ్రీ చేసినవారు, పీజీ చేసినవారు, పీహెచ్డీ చేసినవారు. కోవిడ్ కు ముందు నుంచి కూడా తమ అమూల్యమైన సేవలను అందిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల కారణంగా సచివాలయంలో పనిచేస్తున్న ఏఎన్ఎం లకు ఎంపిహెచ్ డబ్ల్యూ పేరుతో నామమాత్రపు శిక్షణ ఇచ్చారన్నారు. వారు ఎంత శిక్షణ పొందినప్పటికీ నర్సింగ్ లో డిగ్రీ, పీజీ, పీహెచ్డీ చేసిన వారితో సమానంగా నాణ్యమైన వైద్య సేవలను ఏఎన్ఎంలు అందించలేరని, ఈ సందర్భంగా ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు హెడ్ నర్సు జీ శాంతమ్మ, కే. మణి, ఎస్.మురళీధర్, బీ భవాని, టి.రవి, పీ.మాలతి, కే.పద్మశ్రీ, రేణుక, భారతి, పోరాట కమిటీ మెంబర్స్, హెడ్ సిస్టర్స్, రెగ్యులర్ స్టాఫ్ నర్సులు కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులు, నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి యోగా పోటీలకి ఎంపికైన విద్యార్థులను అబినందించిన

ఐఐఐటి డైరెక్టర్ ఆచార్య కొక్కిరాలవెంకట గోపాల ధనబాలాజీ

ఎచ్చెర్ల, సెప్టెంబర్ 11, మేజర్న్యూస్:

రాష్ట్ర స్థాయి ఈ నెల 14,15 తేదీలలో భీమిలి లో జరగనున్న అండర్ 16 అండర్ 18 అబౌ అండర్ 18 పోటీలకు రాష్ట్ర స్థాయి పోటీలకు సెలెక్ట్ అయినందుకు ఐఐఐటి విద్యార్థులు ను డైరెక్టర్ ఆచార్య బాలాజీ అభినందించారు. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ విద్యార్థి 24 మంది రాష్ట్ర స్థాయి యోగాఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయి లో విజయం సారించాలని ఆకాంక్షించారు. ఈ నెల 9,10లో జరిగిన ఆన్లైన్ యోగా పోటీలలో విజయం సాధించిన రాష్ట్ర స్థాయి యోగా పోటీలకి ఎంపికైన ఐఐఐటి విద్యార్థులును అబినందించారు. భీమిలి లో జరిగిన యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పోటీలలో ఈ నెల 14 మరియు 15 తేదీ లో రాష్ట్ర స్థాయి పోటీలు జరగనున్నాయి. రాజీవ్ గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు ఇంజనీరింగ్ మరియు పి యు సి చదువుతున్న 24 గురు పాల్గొని మంచి ప్రతిభ చూపించి విజయం సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి మునిరామకృష్ణ, డీన్ కోర్లమోహన్ కృష్ణ చౌదరి, యోగా విభాగపతి డాక్టర్ ఈశ్వరరావు, యోగా అధ్యాపకులు అర్చన, ధనంజయ రావు వెల్ఫేర్ డీన్ గేదెల రవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

8 రోజుల్లో రెండు కోట్ల సభ్యత్వాలు

సభ్యత్వ జిల్లా కన్వీనర్ చల్లా వెంకటేశ్వర రావు

శ్రీకాకుళం, సెప్టెంబరు 11, మేజర్న్యూస్:

బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన ఎనిమిది రోజుల్లోనే జాతీయస్థాయిలో 2 కోట్ల సభ్యత్వాలు నమోదయ్యా యని ఆ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు, సభ్యత్వ నమోదు కమిటీ జిల్లా కన్వీనర్ చల్లా వెంకటేశ్వ రరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 45 రోజుల్లో 10 కోట్ల సభ్యత్వాల లక్ష్యాన్ని దాటుతామని తెలిపారు.జిల్లాలో పెద్దఎత్తున సభ్యత్వ నమోదు జరుగుతుందన్నారు. వర్షాల కారణంగా కొంత జాప్యం ఉన్నా రాబోయే రోజుల్లో అనుకు న్న లక్ష్యం చేరుతారన్నారు. సభ్యుల పూర్తి వివరాలతో, ఆన్లైన్ ద్వారా సభ్యత్వ నమోదు చేస్తు న్నామన్నారు. పార్టీ నియమావళి ప్రకారం ప్రతి ఆరు ఏళ్లకు ఒకసారి సాధారణ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 8800002024 నంబరు కు మిస్డ్ కాల్ ఇవ్వడం ద్వారా, ఒక లింక్ ఎస్.ఎమ్.ఎస్ ద్వారా వస్తుందన్నారు. ఆ లింక్ ఓపెన్ చేసి, సభ్యుల వివరాల నమోదు చేసిన తరువాత, బీజేపీ సభ్యతం కార్డు డౌన్లోడ్ చేసుకోవచ్చని తెలిపారు.

ఉర్లాం ఉన్నత పాఠశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

నరసన్నపేట, సెప్టెంబర్ 11, మేజర్న్యూస్:

నరసన్నపేట మండలం ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థులు చదువుపై ఆసక్తి పెంచుకుని రాణించాలని స్నేహపూరిత వాతావరణం లో మెలగాలని ఉపాధ్యాయులు బోధించే అంశాలపై శ్రద్ధ చూపి ఉన్నతాశయాలతో ముందుకు సాగాలని ఈ సందర్భంగా విద్యార్థులకు ఉద్భవించిన ఉపాధ్యాయులు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

15వ తేదీలోగా పంట నమోదు చేసుకోవాలి

మెలియాపుట్టి, సెప్టెంబర్ 11, మేజర్న్యూస్:

రైతులు ఖరీఫ్ 2024లో పండిస్తున్న అన్ని రకాల పంటలకు రైతు సేవా కేంద్రం లో ఈ నెల 15 వ తేదీ లోగా పంట నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎస్ .దానకర్ణుడు బుధవారం తెలిపారు. ఇంతవరకు పంట నమోదు చేసుకొని రైతులు తక్షణమే మీ దగ్గర ఉన్న రైతు సేవ కేంద్రం లో ఉన్న వ్యవసాయ సహాయకులు దగ్గర పంట నమోదు చేసుకోవాలన్నారు. అదేవిధంగా బయోమెట్రిక్ వేసి ధృవీకరణ చేసుకోవాలని కోరారు.పంట నమోదు చేసుకున్న రైతులు కు ప్రభుత్వం నుండి వచ్చే అన్ని పథకాలు వర్తిస్తాయని తెలియజేశారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో దాన కర్ణుడు కోరారు.

ఘనంగా గణనాధునికి పూజలు, నిమజ్జనాలు

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 11, మేజర్న్యూస్:

వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా బుధవారం మండలంలో పలుచోట్ల కొలువుదీరిన గణనాధులు ప్రత్యేక పూజలు అందుకుంటున్నారు. అలాగే అన్నదానాలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి వివిధ రూపాల్లోని ప్రతిమలను దర్శించుకుంటున్నారు. కొన్ని విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. డప్పు శబ్దాలు, యువకులు కేరింతల నడుమ ఊరేగింపు సందడి సాగింది. ముఖ్యంగా మేజరు పంచాయతీ పరిధిలో విద్యుత్ నగర్లో ఏర్పాటు చేసిన వినాయకునికి ప్రముఖవైద్యులు డాక్టర్ బలగ మురళి కుటుంబంతో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే సుమారు 3వేలు మందికి అన్నధానం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కమిటి సభ్యులు లఖినేని కరుణాకర్, ఎల్. గోవిందరావు, పి. మాధవరావు, సామ సంజీవరావు, మురళి, ఆర్. రంగారావు, అప్పన్నలు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.వినాయ నవరాత్రులు సందర్భంగా మండల కేంద్రంలోగల పెద్ద పొందరవీధి,కొత్తపేట ఇందిరమ్మ కానీలలోగల వినాయక మండపాల వల్ల ఆయా కమిటి సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మండలం ఊడికలపాడు గ్రామంలో యూత్ సభ్యులు ఆద్వర్యంలో సుమారు 3వేలు మందికి, దుర్గంపేట గ్రామంలో గ్రామస్థుల ఆద్వర్యంలో సుమారు 2వేలు మందికి, మంచాలపేట గ్రామంలో సుమారు 3వేలు మందికి అన్నదాన కార్యక్రమాలు కమిటి సభ్యులు నిర్వహించారు. గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన యాత్రికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎస్డబ్ల్యూపిసి నిర్మాణాలను వేగవంతం చేయాలి

– వేతనదారులకు వంద రోజులు పని కల్పించాలి
– ఎంపీడీవో కె. ఫణీంద్ర కుమార్

కోటబొమ్మాళి, సెప్టెంబర్ 11, మేజర్న్యూస్:

మండలంలో పాలు పంచాయితీల్లో ఇంతవరకు నిర్మాణాలు కానీ చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల నిర్మాణాలను వేగవంతం చేయాలని స్థానిక ఎంపీడీవో కె. ఫణీంద్ర కుమార్ అన్నారు. బుధవారం స్థానిక ఎంసీసీ కార్యాలయం సమావేశంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సాంకేతిక, క్షేత్ర సహాయకులత